# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | సోమవారం, | పేజీలు: 8
సంపుటి: 2 సంచిక: 257 | జూలై 22, 2024 | వెల:రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

## అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

### శ్రీఉజ్జయిని మహంకాళీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ జూలై 21 : సికింద్రాబాద్ లష్కర్ బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీఉజ్జయిని మహంకాళీ అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవారికి సిఎం పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారిని మంత్రులు, ఎంఎల్ఎలు, అధికారులు దర్శించుకున్నారు. అమ్మవారికి మంత్రి పొన్నం ప్రభాకర్ బోనం సమర్పించి మొక్కు తీర్చుకున్నారు. బోనాల వేడుకకు భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఆవరణంలో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు, తొట్టెలు, ఫలహార బండ్ల ఊరేగింపు కోలాహలంగా ఉంది.

### అమెరికాలో మరో తెలుగు విద్యార్థిని మృతి

హైదరాబాద్ : అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరో తెలుగు అమ్మాయి మృతి చెందింది. ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలికి చెందిన జెట్టి హారిక (25) వెటర్నరీలో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్ళింది. రోడ్డు ప్రమాదంలో ఆమె మరణించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగారు. ఆమె మృతదేహాన్ని స్వస్థలానికి తెచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరుతున్నారు. ఇటీవల కాలంలో అమెరికాలో జరిగిన పలు ప్రమాదాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థుల వరుస మరణాలు వారి కుటుంబాల్లో విషాదం మిగిలిస్తున్నాయి.

## 4 లక్షల బిల్లులు రూ.40 వేల కోట్ల బకాయిలు

- పూర్తి స్థాయి బడ్జెట్‌కు అసలు సిసలు సవాళ్లివే
- అధిగమించేందుకు అప్పులే శరణ్యమా..?
- ఆదాయ,వ్యయాల సమతూకమే విత్తమంత్రికి చిక్కుముడి



హైదరాబాద్ :
'గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల నిర్వాకం వల్ల రూ.30 వేల కోట్ల మేర బిల్లులు పేరుకుపోయాయి. అవి మాకు పెనుభారంగా మారాయి. వాటిని చెల్లించటంతోపాటు, అప్పులు, వాటికయ్యే వడ్డీలను కట్టటమే మాకు పెద్ద సవాల్%'' కొద్ది రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలివి. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు దగ్గరపడుతున్న నేపథ్యంలో ఆర్థికశాఖ ఉన్నతాధికారులు లెక్కలేయగా%'% డిప్యూటీ సీఎం చెప్పిన దానికంటే ఎక్కువగా పెండింగ్ బిల్లులు పేరుకుపోయాయని తేలింది. 2014 నుంచి 2023 డిసెంబరు వరకు మొత్తం నాలుగు లక్షల బిల్లులకుగాను ప్రభుత్వం రూ.40 వేల కోట్ల మేర బకాయి పడిందని ఆ లెక్కల్లో తేలింది. విద్యుత్ సంస్థలకు ఇచ్చే బిల్లులు, ఆర్టీసీకి ఇవ్వాల్సిన రాయితీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులు, వివిధ హాస్టళ్లలో విద్యార్థులకు మెస్ బిల్లులు, ఆరోగ్య శ్రీ, పాలీహౌస్, గ్రీన్‌హౌస్‌లు, సర్పంచులు, కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బిల్లులన్నీ కలిపి రూ.40 వేలకు చేరాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 25న ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఈ బకాయిలు, పెండింగ్ బిల్లులే సర్కారుకు అసలు సిసలు సవాళ్లుగా మారనున్నాయి. పద్దులో వీటిని ఏ రకంగా పొందుపరుస్తారు? వాటిని చెల్లించేందుకు ఎలాంటి ఆదాయ మార్గాలను ఎంచుకుంటారనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించిన రైతు రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరమవుతాయి. రైతు భరోసా (రైతు బంధు)కు సగటున మరో రూ.7 వేల కోట్లు కావాలన్నది ఆర్థికశాఖ అంచనా. వెరసి ఇప్పటికిప్పుడు ఈ రెండు పథకాలకు రూ.38 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చుకోవాలి. ఇవిగాక రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మే చివరి వరకూ రూ.7,380 కోట్ల అప్పులు చేసింది. వాటికి వడ్డీల రూపంలో ఇప్పటి వరకూ రూ.3,729 కోట్లను చెల్లించారు. ఉద్యోగుల జీత భత్యాల కోసం రూ.7,572 కోట్లను, పెన్షన్ల కోసం మరో రూ.2,627 కోట్లను చెల్లించినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) లెక్కలు విశదీకరిస్తున్నాయి. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ నుంచి ఇప్పటి వరకూ నమోదైన గణాంకాలివి.

## ఆర్థిక శాఖ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ తెలంగాణ కార్యాలయం పరిధిలో ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలు

- ఆర్థిక శాఖ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ తెలంగాణ కార్యాలయం పరిధిలో జరిగిన ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలు
- నిబంధనలకు వ్యతిరేకంగా జరిగిన బదిలీలు
- న్యాయం చేయాలంటున్న పలువురు ఉద్యోగులు

హైదరాబాద్ :
తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న బదిలీలకు సంబంధించి ఈనెల 3న ఉత్తర్వులు చేసింది. ఇట్టి ఉత్తర్వుల్లో పేర్కొన్నట్టు ఒక ప్రదేశ నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన ప్రతి ఉద్యోగిని బ చేయాలన్న నిబంధనకు అనుగుణంగా డైరెక్టర్ వ అకౌంట్స్ కార్యాలయంలో జరిగిన డివిజ అకౌంట్స్ అధికారుల బదిలీల్లో అందరి ఉద్యో సీనియారిటీని సక్రమంగా లెక్కించలేదని, కొంద ఉద్యోగులు ఒకే స్టేషన్లో 6 నుండి 7 సంవత్సర సర్వీసు పూర్తి అయినప్పటికీ వారి వివరాలు పూర్తి సేకరించకుండా వారిని వదిలివేసి వారి కంటే తక్కు కాలం పనిచేసిన ఉద్యోగస్తులను తప్పనిసరి బ చేసే 40% లోనికి తీసుకున్నట్లు తెలుస్తుంది. దీ ఒక ప్రదేశంలో తక్కువ కాలం పనిచేసినప్పటికినీ తప్పనిసరి బదిలీల్లోకి వచ్చామని కొంతమంది ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా వర్కింగ్ స్టేషన్ సీనియారిటీ ప్రకారం ఒక ప్రదేశంలో ఎక్కువ కాలం పనిచేసిన సీనియర్ ఉద్యోగులకు పూర్తి వేకెన్సీలను చూపకుండా అందులోని కొన్ని అనుకూలమైన కార్యాలయాలను ఒక ప్రదేశంలో తక్కువ కాలం పనిచేసిన జూనియర్ ఉద్యోగులకు ముందే రిజర్వ్ చేసి ట్రాన్స్ఫర్ ఆర్డర్స్ ఇచ్చారని ఇది పూర్తిగా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధమని, దీనివలన బదిలీ జాబితాలో ముందున్న తాము తీవ్రంగా నష్టపోతున్నామని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు.- - ఉదాహరణకు హనుమకొండలోని మిషన్ భగీరథ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక డీఏఓ సుమారు 6 సంవత్సరాల పైన ఒకే స్టేషన్ లో పనిచేసినప్పటికీ తనను బదిలీ జాబితాలోకి తీసుకోలేదని తెలుస్తుంది- ఉదాహరణ-2: %ూ=% ఇంజనీరింగ్ ములుగు కార్యాలయంలో ఉన్న క్లియర్ వేకెన్సీని వర్కింగ్ స్టేషన్ సర్వీస్ ప్రకారం సీనియర్ ఉద్యోగులకు చూపించకుండా మిషన్ భగీరథ వరంగల్ కార్యాలయంలో పనిచేస్తున్న మరొక తక్కువ సర్వీస్ ఉన్న డిఏఓ కు కేటాయించినట్లు తెలుస్తుంది.-

కావున ఇట్టి విషయంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారులు తక్షణమే పునః పరిశీలించి జరిగిన తప్పులను సవరించి ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా బదిలీలు సక్రమంగా జరిగేలా చూసి తగిన న్యాయం చేయాలని కొందరు ఉద్యోగులు వేడుకుంటున్నారు.

## ప్రశాంతంగా సింగరేణి పరీక్షలు

- ప్రశాంతంగా ముగిసిన సింగరేణి ఉద్యోగ నియామక పరీక్షలు
- 272 పోస్టుల భర్తీ కోసం రెండు రోజులపాటు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా పూర్తి
- హైదరాబాద్ లో 12 కేంద్రాలలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహణ
- పరీక్ష రాసిన 12,045 మంది. 64.57 శాతం హాజరు
- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీఎండీ శ్రీ ఎన్.బలరామ్, డైరెక్టర్(ఆపరేషన్స్, పర్సనల్) శ్రీ ఎన్ వి కే శ్రీనివాస్
- త్వరలోనే కీ విడుదల చేస్తామని సీఎండీ వెల్లడి

సింగరేణి :
సింగరేణి సంస్థలో 272 ఖాళీల భర్తీకి ఈనెల 20, 21వ తేదీలలో 12 సెంటర్లలో నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్. బలరామ్ ఆదేశాల మేరకు తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ఈ పరీక్షలను అత్యంత పటిష్టంగా, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నిర్వహించారు.
20వ తేదీన మూడు షిఫ్టులలో జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఎఫ్%డ%ఎ), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ హైడ్రోజియాలజిస్ట్ , మేనేజ్మెంట్ ట్రెయినీ సివిల్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐ.ఈ) మరియు సబ్ ఓవర్ సిర్ ట్రెయినీ సివిల్ పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 11724 అభ్యర్థులకు గాను 7073 అభ్యర్థులు(60.53 శాతం) పరీక్షలు రాశారు. అలాగే 21 వ తేదీన రెండు షిఫ్టులలో మేనేజ్మెంట్ ట్రెయినీ( మైనింగ్ )మరియు మేనేజ్మెంట్ ట్రయినీ (పర్సనల్) పోస్టులకు పరీక్ష నిర్వహించగా మొత్తం 6931 అభ్యర్థులకు 4972 ( 71.73శాతం) అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తమ్మీద 18665 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా.. 12045 మంది పరీక్షలకు హాజరయ్యారు. దాదాపు 65 శాతం మంది హారయ్యారు.
ఆదివారం ఉదయం సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరామ్, డైరెక్టర్(పర్సనల్, ఆపరేషన్స్) శ్రీ ఎన్.వి.కే. శ్రీనివాస్ పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణ లో పాటిస్తున్న జాగ్రతలను సమీక్షించారు. ఈ ప్రాథమిక సమాధాన పత్రాన్ని (కీ) త్వరలో విడుదల చేయనున్నట్లు తెలిపారు.
ఈ కంప్యూటర్ ఆధారిత పరీక్షల సందర్భంగా పూర్తి పారదర్శకంగా బయోమెట్రిక్, ఐరిష్ పరికరాల ద్వారా అభ్యర్థుల వివరాల నమోదు, తనిఖీ చేపట్టారు. సి సి కెమెరాల నిఘా మధ్యన విజయవంతంగా పరీక్షలు నిర్వహించినట్లు సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ప్రకటించారు.
పరీక్షల నిర్వహణలో ఎవరి ప్రమేయం ఉండదని, ఎటువంటి రికమండేషన్ లకు తావు ఉండదని కనుక సింగరేణి లో ఉద్యోగాలు ఇప్పిస్తామని. ఎవరైనా మోసగాళ్లు మాయ మాటలు చెప్తే నమ్మి మోసపోవొద్దని, అటువంటి వారి వివరాలను సింగరేణి విజిలెన్స్ విభాగానికి, పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని సి అండ్ ఎండి శ్రీ ఎన్. బలరామ్ కోరారు.

**పోస్టుల వారీగా అభ్యర్థుల హాజరు ఇలా..**

జూనియర్ ఎస్టేట్స్ ఆఫీసర్ పోస్టుకు 406 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(ఎఫ్ అండ్ ఏ) పోస్టుకు 279, మెడికల్ ఆఫీసర్ పోస్టుకు 407 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(హైడ్రోజియోలజిస్టు) పోస్టుకు 96 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 3388 మంది, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్ పోస్టుకు 346 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ (ఐఈ) పోస్టుకు 123 మంది, సబ్ ఓవర్సీర్ ట్రెయినీ(సివిల్) పోస్టుకు 2028 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ మైనింగ్ పోస్టుకు 3826 మంది, మేనేజ్మెంట్ ట్రెయినీ(పర్సనల్) పోస్టుకు 1146 మంది హాజరయ్యారు. సింగరేణి పరీక్షలను కంప్యూటర్ ఆధారితంగా అత్యంత పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడంపై అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు.




## శంషాబాద్‌లో రెండో రోజూ.. 24 విమానాల రద్దు

### విశాఖలో మరో 9 విమానాలు

హైదరాబాద్ : మైక్రోసాఫ్ట్ ఎర్రర్‌కు పరిష్కారం లభించినా.. మారని పరిస్థితిమైక్రోసాఫ్ట్ విండోస్ 'బ్లూస్క్రీన్ ఎర్రర్' సమస్యకు పరిష్కారం లభించినా.. శంషాబాద్ విమానాశ్రయంలో రెండో రోజు కూడా పలు విమాన సర్వీసులకు అంతరాయమేర్పడింది. 24 దేశీయ విమానాలు రద్దయ్యాయి. శుక్రవారం ఇదే సమస్యతో 36 దేశీయ, అంతర్జాతీయ విమానాలు రద్దయిన విషయం తెలిసిందే. మైక్రోసాఫ్ట్ సమస్య పరిష్కారమైనా.. శనివారం శంషాబాద్‌లో పలు విమానాలు రద్దుకావడం గమనార్హం..! ఇందుకు కొన్ని విమానయాన సంస్థలే కారణమని ఎయిర్‌పోర్ట్ అధికారులు వివరించారు. హైదరాబాద్ రావాల్సిన పలు దేశీయ విమానాలు కూడా రద్దవ్వడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. అటు విశాఖపట్నంలో కూడా 9 విమానాలు రద్దయ్యాయి. మరోవైపు దేశవ్యాప్తంగా విమాన సర్వీసుల సేవల పునరుద్ధరణ పూర్తిస్థాయిలో జరిగినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ ప్రకటించింది..

# అధికారులు అప్రమత్తంగా ఉండండి

**- అవసరమైతేనే ప్రజలు బయటకు వెళ్ళాలిలిలి**

**- మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారని**




తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: రాష్ట్రమంతా వర్షపాతం ఉన్నందున సిద్దిపేట పట్టణ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండుటకై సిద్దిపేట పట్టణంలో పురపాలక సంఘ ఆధ్వర్యంలో హెల్ప్ లైన్ డెస్క్ ను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ ప్రసన్న రాణి తెలిపారు. ఇట్టి హెల్ప్ లైన్ డెస్క్ 24 గంటలు ప్రజల సమస్యలను తీర్చుటకు అందుబాటులో ఉంటుందని మున్సిపల్ సంబంధిత సమస్యలు తలెత్తినట్లైతే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 9505507248 కి కాల్ చేయగలరు.అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని అన్ని విభాగాల అధికారులు టౌన్ ప్లానింగ్ సిబ్బందకి, పారిశుధ్య సిబ్బంది,వీధి విద్యుత్ దీపాల లైన్ మెన్ లు మరియు ఇతర సిబ్బంది తప్పనిసరిగా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి తమ తమ వార్డులో పర్యటించాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు శిథిలావస్థకు చేరిన గృహాలలో నివాసం ఉండరాదని వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి వెళ్ళాలని సూచించారు. శిథిలావస్థకు చేరిన గృహాల వివరాలను టౌన్ ప్లానింగ్ సిబ్బంది గుర్తించి వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలను తాకకూడదని కమిషనర్ తెలిపారు.

# అమ్మవారికి బోనమెత్తిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్నేహపురి కాలనీ, గడిరోడ్లో ఆదివారం అమ్మవారి బోనం ఎత్తుకొని అంగరంగ వైభవంగా కాలనీలోని మహిళలందరూ అమ్మవారికి బోనాలు సమర్పించారు ఇట్టి ఉత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియ వాళ్లతో పాటు బోనమెత్తి అమ్మవారికి సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు బాగా కురవాలని రైతన్నలు సుఖసంతోషాలతో పాడిపంటలు పండించుకొని విధంగా ఉండాలని ప్రజలంతా సుఖశాంతులతో, అనారోగ్య బాధలు లేకుండా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు ఈ సందర్భంగా బోనాల ఊరేగింపు చేశారు ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్, పాతశివ కృష్ణమూర్తి, కాలనీ వాసులు పాల్గొన్నారు...

# ఘనంగా బీబీ పేటలో మహంకాళి జాతర.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21: కామారెడ్డి జిల్లా : బీబీపేట్ మండల కేంద్రంలోని ఆదివారం మహంకాళి అమ్మవారి పండుగ అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు అందరు కలిసి జరుపుకున్నారు. అదేవిధంగా అమ్మవారికి ఇంటింటా బోనాలు సమర్పించడం, ఒడి బియ్యం పోయడం తరతరాల నుంచి వస్తున్న ఆనవాయితీగా ఈ పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ ఏడాదిలో జరిగే భవిష్యవాణి పై రంగమెక్కించి జరిగే పరిణామాలపై భక్తులకు ప్రతి ఏటా జరిగే ఆషాడమాసంలో మహంకాళి జాతర హిందువులు ఎంతో సుఖసంతోషాలతో అమ్మవారిని భక్తుల సౌకర్యం కోసం ఆలయ కమిటీ వారు పూర్తిస్థాయిలో అన్ని ఏర్పాట్లు సౌకర్యాలు కల్పించారు.ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు అమ్మవారు తమనీ ఎల్లవేళలా కాపాడుకుంటుందని ఆయురారోగ్యాలతో చూసుకుంటుందని పెద్ద ఎత్తున అమ్మవారి కి కృప అందరూ పై ఉండాలని భక్తులు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున్ ఖర్గేకి



**- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్.**


తెలంగాణ కెరటం కామరెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్ ఖర్గేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ...

# గురు పౌర్ణమి సందర్భంగా గురువుల ఆత్మీయ సమ్మేళనం




తెలంగాణ కెరటం జులై 21 దర్మపురి నియ్షెజక వర్గ ప్రథినిది: గురు పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కిషన్ రావు పేట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం సన్నిదానంలో హర్ష%ఉ% శ్రీ హర్ష జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రంశెట్టి మునీందర్, సిరిపురం ప్రసాద్ లా అద్వర్యంలో అద్యాపకులా ఆత్మీయ సమ్మేలనం నిర్వహించారు ప్రధాన అధ్యాపకులుగా కళాశాలలో గత 20 సంవత్సరాలుగా అధ్యపకులుగా సేవలు అందించిన వారిని ఘనంగా సన్మానించిన యాజమాన్యం,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మునీందర్ ప్రసాద్ లు మాట్లాడుతూ ఈ విద్య వ్యవస్థలో ప్రయివేటు అధ్యాపకులగా మీ సేవలు వెలకట్టలేనివి అని ,ప్రైవేటు అద్యాపకులు నిరంతర విద్యా శ్రమికులు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎర్రంశెట్టి మునిందర్,సిరిపురం ప్రసాద్ అధ్యాపక బృందం పాల్గొన్నారు

## పురపాలక సంఘం చైర్మన్ ముకుంద అశోక్ ముదిరాజ్ :- పరిగి పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 21 పరిగి పట్టణ కేంద్రంలో కొలువుదీరిన మైసమ్మ బోనాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పురపాలక చైర్మన్ శ్రీ ముకుంద అశోక్ కుమార్ అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలతో పాడి పంటలు సమృద్ధిగా పండాలని వారిని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ భక్తులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు..

# పేదల పెన్నిటి ఆపద్బాంధవుడు భాస్కర్ గౌడ్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 21: దోమ మండల్ ఐనాపూర్ గ్రామములో గార్లపల్లి శ్రీను,కుమారునికి అన్నరోగ్యంగా బాధపడుతున్నాడని హాస్పిటల్ వెళ్ళడానికి ఆర్థిక సహాయం చెయ్యాలని ఫోన్ చేసి కొరగా ఇంటికి పిలిచి గార్లపల్లి శ్రీను,తక్షణం అర్థిక సహాయం అందించిన భాస్కర్ గౌడ్ ఈ కార్యక్రమం లో నల్ల సాయిలు ఏర్పుల శ్రీను, నల్ల రాజు ,పొట్ట అంజిలయ్య పాల్గొన్నారు...


# లష్కర్ బోనాల మహోత్సవంలో ముఖ్యమంత్రి



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జులై21): ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ముఖ్యమంత్రి తోపాటు పూజలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, గణేష్, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష -

**బడ్జెట్ సమావేశాలపై చర్చ**



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 21: ఈ నెల 23 నుంచి బడ్జెట్ సమావేశాలుప్రారంభమవుతున్న నేపథ్యంలో తెలంగాణ సీఎస్ శాంతికుమారి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. బడ్జెట్ సెషన్లోసమస్వయ లోపం లేకుండా ఉండేందుకుసీనియర్ అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆదేశించారు.

# కామారెడ్డి పట్టణంలో ఆరు రేషన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21:ామారెడ్డి పట్టణంలో ఆరు రేషన్ షాపులకు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని రేషన్ డీలర్ మహమ్మద్ ముస్తాక్ ఓ ప్రకటనలు తెలిపారు ఆయన మాట్లాడుతూ ఈనెల 20 తారీకు నుంచి 31 వ తారీకు వరకు. రజస్వ మండల అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని మహమ్మద్ ముస్తాక్ ఓ ప్రకటనలో తెలిపారు...

## రైతుబాంధవుడు మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణాలు మాఫీ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు.

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 21: వికారాబాద్ మద్గురు చిట్టెంపల్లిలో లక్ష రూపాయల రుణమాఫీ హామీని అమలు చేస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మరియు ముఖ్యమంత్రి శ్రీ.రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ శ్రీ. గడ్డం.ప్రసాద్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేస్తూ వికారాబాద్ పట్టణ0, మున్సిపల్ లోని మాడ్గుల్ చిట్టంపల్లి లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటయ్యగౌడ్, మల్లయ్య, లాలయ్య,మరియు యువనయాకులు ఈశ్వర్.రవి రైతులు పాలుగొన్నారు. చిత్రపటాలకు

# నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొండచిలువ కలకలం రేపింది



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 21): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డులో గల రవి థియేటర్ ముందు పాత సామాన్ల గోడౌన్ ముందు కొండచిలువను స్థానిక కాలనీవాసులు గుర్తించారు. జిల్లా కేంద్రం నడిబొడ్డును కొండచిలువ కనిపించడంతో కాలనీవాసులు ఆందోళనకు గురవుతున్నారు. అడవిలో ఉండాల్సిన కొండచిలువ ఇక్కడికి ఎలా వచ్చిందని అందరు ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలపడంతో స్పందించి వాటిని పట్టుకుని అడవిలో వదలాలని కాలనీవాసులు కోరారు. స్పందించిన అధికారులు వెంటనే అక్కడికి చేరుకుని కొండచిలువను పట్టుకుని అడవిలో వదిలారు.

# గురుపౌర్ణమి పురస్కరించుకొని బిజెపి సదానంద రెడ్డిని సన్మానించిన బిజెపి మల్లేష్



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 21: వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ సదానంద రెడ్డి అన్న ని శాలువాతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్న సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ శ్రీ మల్లేష్ పటేల్ ఈ కార్యక్రమంలో వికారాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే శ్రీ నవీన్ పూడూరు మండల అధ్యక్షులు రాఘవేందర్ పూడూర్ మండల నాయకులు సుభన్ గారు పాల్గొన్నారు...

# గురు పౌర్ణమి మహోత్సవంలో పాల్గొన్నజుక్కల్ ఎమ్మెల్యే: తోట లక్ష్మీ కాంతారావు




ఎమ్మెల్యే తోటి లక్ష్మీ కాంతారావు తీసుకున్నారు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 21 కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని శ్రీ కాశీ విశ్వనాథస్వామి దేవాలయము శ్రీ బస్వలింగప్ప స్వామి సంస్థాన్ మఠం నందు ఆదివారం నాడు నిర్వహించిన గురు పౌర్ణమి మహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తారు గురువు జ్ఞానంతో బతుకునిస్తారని అని ఆయన అన్నారు. మనలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతిని వెలిగించే వారే గురువు అని ఆయన అన్నారు. శ్రీశ్రీ శ్రీ 108 సోమాయప్ప స్వామి వారి ఆశీస్సులు

# జవహర్ నగర్ మేయర్, కమీషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

తెలంగాణ కెరటం జవహర్ నగర్ కాప్రా: వీధి కుక్కల దాడిలో మ్రుతి చెందిన బాలుడి కుటుంబాన్ని ఆదుకోవడంలో చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటి చేసిన డిమాండ్. ఐదు రోజుల కిందట వికలాంగుల కాలనీ, ఆదర్శ నగర్ ప్రాంతంలో ఏడాదిన్నర పసిబాలుడిపై వీధి కుక్కలు చేసిన దాడిలో మ్రుతి చెందిన విహాన్ అనే పసి బాలుడి తల్లిదండ్రులను ఆదుకోవడంలో స్థానిక మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు, పాలకవర్గం చూపిస్తున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ మేయర్, కమీషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ శనివారం రోజు డిమాండ్ చేసింది. మేడ్చల్-మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్, వికలాంగుల కాలనీ ప్రదాన రహదారి పక్కన గల మగ్దుమ్ భవన్ లో 2024, జూలై-20 న కార్మిక మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీ అధ్యక్షతన ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీలోని సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ప్రవీణ్ కుమార్, ఐ.ఎఫ్.టియు. శివబాబు, అభ్యదయ ఉద్యమ రచయిత, ప్రజా కవి, కళాకారుడు షేక్ మీరా, ఐ.ఎఫ్.టి.యు.(శ్రామిక స్పందన) షేక్ షావలి, ఏ.ఐ.ఎఫ్.టి.యు. మల్లేష్, ఆదర్శ నగర్ ప్రసిడెంట్ కిశోర్ తో పాటు బాలుడి తల్లిదండ్రులైన భరత్ కుమార్, వెంకట లక్ష్మీ, వారి బందు మిత్రులు నర్సింహ్మాచారి, సాయి కిరణ్ చారి, చిట్టి, సుకన్య, ప్రసాద్ తధితరులు సమావేశానికి హాజరైయ్యారు. 16 వ తేదీన వీధి కుక్కల దాడిలో పసిబాలుడి ప్రణాలు కోల్పోయిన ఘటనలో యావత్ సభ్యసమాజాన్ని తీవ్రంగా కలిచివేసిన విషయం అందరికి తెలిసినదే. ఈసందర్భంగా వివిధ రాజకీయ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు, స్థానిక భస్తి ప్రజలు కలిసి మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమంలో బాగంగా జరిపిన ధర్నాలో మేయర్ శాంతి గౌడ్ తరపున బాలుడి బాదిత కుటుంబానికి డబుల్ బెడ్ రూం గానీ లేదా ఆదర్శ నగర్ కాలనీలోనే ప్లాటు గానీ కేటాస్తామని, అందుకు తనదే బాద్యత అని దొంతగాని కోటేష్ గౌడ్ స్పష్టంగా హామి ఇచ్చారు. అదేవిధంగా మున్సిపల్ కార్పోరేషన్ ఆఫీసులో ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని కమీషనర్ తేజ్ మోహన్ కూడ చెప్పారు. ఈపై రెండు డిమాండ్లను ఇచ్చిన హామీమేరకు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండ బాదితులకు వెంటనే అమలు జరిగేలా చూడాలని కోరారు. మరియు స్థానిక మేయర్, డిప్యూటి మేయర్ పాలకవర్గం, అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, ఎం.పి. ఈటెల రాజేందర్ వెంటనే స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. తగిన ఎక్స్ గ్రేషియా అందేలా చూడాలని ఈ సందర్భంగా బాదితులతో పాటు ప్రజా సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. లేనియెడల ప్రజా సంఘాల సమస్యల సాధన కమిటీ భవిష్యత్తులో పై డిమాండ్ల పరిష్కారానికి ప్రజా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తుందని హెచ్చరించారు. వీధి కుక్కల ఘటన జరగడానికి స్థానిక అధికార పాలవర్గం, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంగా బావించి, నైతిక బాద్యతగా గుర్తించి, తక్షణం న్యాయమైన, ప్రజాస్వామికమైన బాదిత పసిబాలుడి కుటుంబం, బందు మిత్రులతో పాటు ప్రజా సంఘాలు పెట్టిన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**– ఏ సమయంలో అయినా ఏలాంటి ప్రమాదం తలెత్తిన క్షణాలలో అక్కడకు చేరుకొనే విదంగా పోలీస్ యంత్రాంగం సిద్దంగా సిబ్బంది.**

**– విపత్కర సమయాల్లో సహాయం కోసం పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 87126 57888 కి కానీ, దయల్100కి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడతాం.**

**– జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 21: రాష్ట్ర వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే స్థానిక పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శ్రీ.డి.ఉదయ్ కుమార్ రెడ్డి జిల్లా ప్రజలకు సూచించారు. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తల పై జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.రాగల 24-48 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని,ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా త్వరితగతిన పోలీస్ అధికారులు అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలియజేసారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 87126 57888 కానీ, స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయంపొందగలరని,అధికారుల సూచనలను పాటిస్తూ రక్షణ పొందాలని విజ్ఞప్తి చేశారు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని, వైర్లనుగానీ చేతులతో తాకవద్దు. లిజిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రజలు పోలీసు వారి సలహాలు, సూచనలు పాటించాలన్నారు. మంజీరా నదీ పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే వాగులు వంకలు మత్తడి దూకే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు తమ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాటి వద్దకు వెళ్లవద్దన్నారు. నిరంతర వర్షాల వల్ల వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు, చెరువులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉంది.కాబట్టి వాటి వద్దకు వెళ్ళరాదు. లిజలాశయాలు, చెరువులు,వాగులు,ప్రాజెక్టుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు. పిల్లలు అసలే పోవద్దు.లిరైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలనుగాని, వైర్లనుగానీ చేతులతో తాకవద్దు. చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు.విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.లిస్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ, విద్యుత్, ఆర్%డ%బి, వైద్య శాఖాధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనారోడ్లపై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా,ఉధృతంగా ప్రవహించినా అక్కడికి గ్రామ ప్రజలువెళ్లకుండా,రెండు దిక్కులా ప్లాస్టిక్



కోన్స్,బారిగేడ్స్,హెచ్చరిక గల ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.లిప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటలు,అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకల దగ్గర నీటి ప్రవాహం గురించి ముందస్తు సమాచారం తెలుసుకొని,ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించి పోలీసు అధికారులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు. వరద నీటికి చెరువులు, కుంటలు నిండి చెరువు కట్టలు తెగిపోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తంగా ఉండగలరు.లివాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి,గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.లివర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జిల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు. లిపిల్లలు, మహిళలు, వృద్ధులు తోడులేకుండా బయటకు వెళ్లరాదని సూచించారు.

# ఖరీఫ్ పంట వివరాలు వ్యవసాయ శాఖ అధికారులకు రైతులు అందజేయాలి.

**– వ్యవసాయ శాఖ ఏఈఓ సాయి కృష్ణ.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: వానాకాలం 2024(ఖరీఫ్) పంటసాగుకు సంబంధించిన పంట వివరాలను రైతులు సర్వే నెంబర్ ప్రకారంగా వ్యవసాయ శాఖ ఏఇఓ తో ఆన్లైన్ లోపంట నమోదు చేసుకోగలరు. ముఖ్యంగా వరిలోసన్న రకాలు ఇంటి అవసరాలకు కాకుండా ఎక్కువ విస్తీర్ణం లో వేసిన రైతులు తప్పనిసరిగా సన్న రకం వెరైటీ ని సమాచారం ఇవ్వగలరు.లెనిచో ప్రభుత్వ సెంటర్ లో లేదా పిఎసిఎస్ సొసైటీ ఐకెపి సెంటర్లలో కాంట పెడితే "బి" గ్రేడ్ ధరతో కొనబడును. ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ధర ప్రకటిస్తే( తుది నిర్ణయం తీసుకున్నట్లు అయితే )మీ యొక్క పంట ఆన్లైన్ లో లేకపోతే "బి" గ్రేడ్ ధరతో మాత్రమే కొనబడును. రైతులు ఈ విషయాన్నీ గమనించగలరు.వరి కాకుండా వర్షధార పంటలు అయిన మొక్కజొన్న, ప్రత్తి, సొయా అండ్ ఇతర పంటలను కూడా తప్పని సరిగా ఆన్లైన్ చేయించుకోగలరు.

లెనిచో ప్రభుత్వ సెంటర్ లలో కొనబడవు.సన్నరకాలు వేసిన రైతులు మీరు అందుబాటులో లేని యెడల మీ యొక్క పట్ట పాస్ బుక్ జిరాక్స్ పైనా సర్వే నెంబర్ వారీగా రాసి వాట్సాప్ లొ పంపగలరు.మళ్ళీ ఫీల్డ్ వెరికేషన్ తప్పనిసరిగా చేయబడును.లెనిచో మీ యొక్క వరి పంట దొడ్డు రకంగానే పరిగణించబడును. 9603797021 సాయికృష్ణ - ఏఈఓ మెసేజ్ చూసుకోలేని రైతులు/ గ్రూప్ లొ లేని రైతులకు మీరు సమాచారం ఇచ్చి సహకరించాలని ఏఈఓ సాయి కృష్ణ రైతులను కోరారు.

# నూతన ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించినజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: మెదక్ పట్టణంలోని పిల్లకొట్యల్ లో ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య కళాశాల క్షుణ్ణంగా పరిశీలించి మెడికల్ సూపర్నెంట్ కు తగు ఆదేశాలు జారీ చేస్తూ వైద్య కళాశాలకు డాక్టర్లు సిబ్బందిని నియమించుకోవడం కొరకు నోటిఫికేషన్ విడుదల చేసి తద్వారా చర్యలు చేపట్టాలని వైద్య కళాశాల బిల్డింగ్ యాజమాన్యం వైద్య కళాశాలలో వసతులు పూర్తిచేసి ఉపయోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. హెల్త్ సెక్రెటరీ సమావేశంలో మెడికల్ కళాశాల ఏర్పాటుపై చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరిగిందని మెడికల్ కళాశాలకు అనుమతులు వచ్చేవరకు అప్పటివరకు అన్ని సౌకర్యాలు కల్పించి డాక్టర్లు సిబ్బందిని నియమించి విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక ప్రణాళిక, చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీంద్రకుమార్,సూపరిండెంట్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల్లో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవాలు.

**– వైభవంగా శ్రీ గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహా విద్యా యజ్ఞ-యాగములు.**

**– భారీగా భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి పుణ్యక్షేత్రంలో పవిత్ర గురు పౌర్ణమి ఉత్సవాలు అంగరవైభవంగా జరిగాయి.ఏడు పాయల యజ్ఞశాలలో వనదుర్గా భవాని ప్రీత్యర్థం గురుదత్త యగసహిత శక్తి పంచాయతన పూర్వక వనదుర్గా మహావిద్య,యాగ మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఏడుపాయల ఆలయ పాలక మండలి చైర్మన్ బాలాగౌడ్, దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్- ఏడుపాయల ఆలయ కార్య నిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్, క్రతు నిర్వాహకుడు చండీ పీఠం మాత చారిటబుల్ ట్రస్ట్ త్రిషక్యాత్మక పరమ శివానందులు కొంకపాక రాధాకృష్ణమూర్తి- సీతా కుమారి ల ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి.కంచి కామకోటి సర్వజ్ఞ పీఠాధీశ్వర శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి అనుగ్రహంతో- రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి శుభాశీస్సులతో సకల జన సంరక్షణార్థం,షడ్విధ ఈతి బాధ నివారణార్థం,విశ్వ మానవ కళ్యాణం కొరకు, పవిత్ర గురు పౌర్ణమి సందర్భంగా వనదుర్గాదేవి సన్నిధిలో మహోత్సవాలు నిర్వహించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉదయం మంగళవాయిద్యం,వన దుర్గాదేవి అమ్మవారికి పంచామృతంతో అభిషేకం, విశేష అలంకరణ, వనదుర్గాదేవిఅమ్మవారికి సారే సమర్పణ,తీర్థప్రసాద వినియోగములు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనం, రిత్విక్ కరణం,దీక్షాధారణ, రక్షాబంధనం,పంచగవ్య ప్రాశనం,త్రిశక్త్యాత్మక, చండి వనదుర్గా పూజ ప్రధాన కలశ స్థాపనలు,అనుస్థానములు, పారాయణలు, సాయంత్రం అగ్ని మధనం,అగ్ని ప్రతిష్టాపనలు ,ప్రధాన హోమములు, గణపతి, సౌర నరసింహ, రుద్ర వనదుర్గ మహా విద్య యాగములు,మహా నివేదన, మంత్రపుష్ప నిరాజనంలో తీర్థ ప్రసాదాలు వితరణ,రాత్రి నుండి ఉదయం వరకు లక్ష్మి బీజ సంపుటిత, అహోరాత్ర శ్రీ సూక్త పారాయణములు నిర్వహించామని తెలిపారు. పూర్వక ఉత్తరాంగ సహిత వనదుర్గా షడ వరనార్చనలు, శక్తి పంచాయతన, పూర్వక శ్రీ దత్త యాగం,మహా పూర్ణాహుతి,సుహాసిని పూజ, వటుక పూజ,బాలపూజ, దంపతీ



పూజ,అవబృందం, ఆశీర్వచనం యజ్ఞ ప్రసాద వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. గణపతి అర్చన,సూర్య నమస్కారములు,లక్ష్మీ నరసింహ పారాయణం, మహన్యాస పూర్వక, నవగ్రహ, పాశుపత రుద్రాభిషేకములు, వనదుర్గా మహా విద్య, పారాయణలు విశేషంగా జరిగాయన్నారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి నిర్వహించిన యాగములలో పాల్గొని యజ్ఞ ప్రసాదములు, అన్నదానాన్ని స్వీకరించారు. ఏడుపాయల్లో ఈ ఉత్సవాలను నిర్వహించడం భక్తి పారవశ్యం వెల్లివిరిసిందని, ఎంతో సంతృప్తిని ఇచ్చిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ,నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు,ధన్యవాదాలు తెలిపారు. వనదుర్గాదేవి అమ్మవారిని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి దర్శించుకొని యజ్ఞశాలలో నిర్వహిస్తున్న హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ ఆలయంలో గోరింటాకు వేడుకలు




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,21 : జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ శివ మార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా శనివారం మహిళలు గోరింటాకు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టణ ప్రజలు పిల్లా పాపలతో చల్లగా ఉండాలని, ప్రతి ఒక్కరు అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని అమ్మ వారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి మచ్చ కవిత, 33,వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి రుద్ర సుజాత, మధురిమ, కటుకం కవిత, చాప వందన, చింత రూపలత, అంజలి, లీలావతి, శశికళ, ఆడేపు గీత, మమత, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై కుకునూరు పల్లి పోలీసుల దాడి

**– 37,500 వేల రూపాయల స్వాధీనం**

**– 6 మొబైల్ ఫోన్లు, రెండు కార్లుసీజ్**





తెలంగాణ కెరటం సిద్దిపేట జిల్లా క్రైమ్ ప్రతినిధి: మంగోల్ గ్రామంలో యెల్లు శ్రీనివాస్ రెడ్డి ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం రాగా తొగుట సిఐ లతీఫ్ కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి వెళ్లి ఇంటిపై రైడ్ చేసి ఆరు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 37,500/- రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్. పేకాట ఆడిన వారి వివరాలు 1 ఎస్.డి షాహిద్ తండ్రి షాబుద్దీన్ 2 ఎస్ డి అంబేద్ తండ్రి అబ్దుల్ ఖలీద్ 3 యెల్లు నారాయణరెడ్డి తండ్రి బాల్ రెడ్డి 4 లగిశెట్టి రవీందర్ తండ్రి అనంతం 5 దాసరి బాబు తండ్రి చంద్రం 6 ముషం నాగరాజు అందరి నివాసం గ్రామం మంగోల్, మండలం కుకునూరు పల్లి. ఈ సందర్భంగా తొగుట సిఐ లతీఫ్ మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వార్లు పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# సూసైడ్ నోట్ రాసి ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 21): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం చెదురుబావి తండకు చెందిన రేణు శ్రీ అనే యువతి శ్రీ హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. అయితే ఆ యువతీ తన హాస్టల్ గదిలో సూసైడ్ నోట్ రాసి ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన స్నేహిలు వెంటనే ఆస్పత్రికి తరలించారు. విషయం విషయం తెలుసుకున్న ఆస్పత్రికి చేరుకున్నారు. రేణు శ్రీ ఆత్మహత్యాయత్నానికి కళాశాల యాజమాన్యం వేధింపులే కారణమని, యాజమాన్యం వేధింపులు భరించలేక తమ కూతురు ఆత్మహత్య ప్రయత్నం చేసిందని ఆరోపించారు.

# రేణు శ్రీ కి మెరుగైన వైద్యం అందించాలి

**– శ్రీచైతన్య కాలేజ్ గుర్తింపును రద్దు చేయాలి.**

**– బాధిత కుటుంబాన్ని కుటుంబాన్ని ఆర్థికంగాఆదుకోవాలి .**

**– గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు ధర్నా**

**– ఎం ధర్మనాయక్ రాష్ట్ర అధ్యక్షులు గిరిజన సంఘం డిమాండ్.**

తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 21): హైదరాబాద్ లోని కొత్తపేట ప్రాంతంలో శ్రీ చైతన్య కాలేజీలో చదువుతున్నటువంటి ఆర్. రేణు శ్రీ, బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరం మార్కులు తక్కువ వస్తున్నాయని నేపంతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో కళాశాల ముందు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని, విద్యార్థుల పట్ల వేధింపులకు పాల్పడుతున్న కళాశాల యధాయమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కళాశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేపట్టిన గిరిజన సంఘాల కు పోలీసులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధర్మనాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఏ. రాంబాబునాయక్, బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాంధీ నాయక్ ,గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు ఎం చందర్ నాయక్, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శిజె శివ నాయక్ ,గిరిజన సంఘం నాయకులు హరీష్ నాయక్, లక్పతి నాయక్ " సంస్కృతి ఎడిటర్ రామావత్ ధర్మానాయక్ తదితరులు డిమాండ్ చేశారు.

అనంతరం ఎం ధర్మనాయక్ మాట్లాడుతూ శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పిల్లలతో చెలగాటమాడుతూ మార్కుల వేట కోసం తమ ఆర్థిక దోపిడీని కొనసాగించడం కోసం పిల్లల మీద ప్రయోగం చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు అన్నారు ఇటువంటి కాలేజీని తక్షణమే తమ గుర్తింపును రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన నిలబడాలని వారు అన్నారు ఆత్మహత్యకు పాల్పడ్డ అటువంటి రేణు శ్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం ఎంతకీ రాకపోవడంతో కోపో్ప దృక్తులైనటువంటి తల్లిదండ్రుల బంధువులు దిల్సుఖ్నగర్ చౌరస్తాలో రాస్తారోకోరు నిర్వహించారు

దీనికి పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించకుండా రాస్తారోకో చేసినటువంటి తల్లిదండ్రుల మీద పోలీసులు ఇలాంటి ఛార్జ్ చేయడం దుర్మార్గమైన చర్య అని వారు ఖండించారు. ఇట్లాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని వారు అన్నారు'పోలీసులు బాధ్యత కుటుంబం పక్షాన నిలబడకుండా దోపిడీ చేసే శ్రీ చైతన్య యాజమాన్యం వైపు నిలబడడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని వారు ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఆర్.రేణు శ్రీ అన్ని రకాలుగా ఆదుకొని న్యాయం చేయకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు గిరిజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పైన కేసు నమోదు చేసి గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.









# చేర్యాల లో ఘనంగా టీ పీసీసీ అధికార ప్రతినిధి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

**– వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన రాజకీయ నాయకులు, ప్రముఖులు**






తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 21: చేర్యాల మండల కేంద్రలోని ఓ గార్డెన్ లో టీ పీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు రాజిరెడ్డిని గజమాలతో సన్మానించి కేక్ కట్ చేపించి మిఠాయిలు పంచిపెట్టారు. అంతకు ముందు మొగుళ్ళ రాజిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రాజిరెడ్డి మాట్లాడుతూ.. జన్మదిన వేడుకలు ప్రజల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి వ్యక్తిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. భగవంతుడి ఆశీస్సులు, ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

### రాజకీయ చర్చకు దారితీసిన బర్త్ డే వేడుకలు

ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో జరిగిన జన్మదిన వేడుకలు తీవ్ర రాజకీయ చర్చకు దారితీసాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణంలో ఫ్లెక్సీలు వెలవడం, చేర్యాల లో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో ఇందులో ఏదో మతలబ్ ఉందని పట్టణ ప్రజలతో పాటు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, గత కొన్ని ఏళ్లుగా పార్టీలో ఉంటూ పార్టీ అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్న మొగుళ్ళ రాజిరెడ్డి కి ఈసారి ఏదో మంచి పదవే రాబోతుందని, ప్రభుత్వం త్వరలో భర్తీ చేసే నామినేటెడ్ పోస్టుల్లో ఆయనకు సముచిత స్థానం లభిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి.

# ఇంద్రనగర్ కాలనీ పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్





తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 21: కామారెడ్డి పట్టణ 20 వార్డ్ లో 1 ఇంద్ర నగర్ కాలనీలో, 1 గోసంగి కాలనీలో, మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ బోర్ మోటార్ని ప్రారంభించారు . వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ గోసంగి కాలనీలో గత 40 సంవత్సరాల తర్వాత కాలనీ వాసుల కళ నెరవేరింది అని చెప్పారు ఎండాకాలంలో నీళ్ల కోసం బాధపడుతున్న ప్రజలు కోసం బోర్లు వేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే ప్రత్యేకంగా ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ మున్సిపల్ చైర్ పర్సన్ వార్డ్ కౌన్సిలర్ మరియు వార్డ్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్, తాయాబ సుల్తానా పాత శివ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చరిత్రాత్మక నిర్ణయం

**– రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన టీ పీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి**



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 21: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా.. రూ. లక్ష మాఫీ కి చర్యలు తీసుకోవడంపై టీ పీసీసీ అధికార ప్రతినిధి మొగుళ్ళ రాజిరెడ్డి స్థానిక రైతులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి వానసంచా పేల్చి మిఠాయిలు పంచుతూ. సంబరాలు జరిపారు. ఈ మేరకు రైతులు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ.. గత భారాస ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు ఉడుముల భాస్కర్ రెడ్డి,మద్దూర్ జెడ్పిటిసి గిరికొండల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మద్దూరు మండల మాజీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఉడుముల బాల్ రెడ్డి, కేశపురం మాజీ సర్పంచ్ రమేష్, కౌన్సిలర్ సందుల సురేష్,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి.

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 21: ప్రభుత్వ ఆసుపత్రులలోనే అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలోని మాతా,శిశు సంరక్షణ కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ వైద్యఆరోగ్యశాఖ అధికారులతో కలిసి మాతా,శిశు సంరక్షణ కేంద్రంలో బాలింతలతో మాట్లాడి ఆసుపత్రుల్లో ప్రసవాలతీరును తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వేలాది రూపాయల ఫీజులను ప్రసవాల కొరకు ఖర్చు చేయలేరని ప్రభుత్వ ఆస్పత్రిలోనే ఉచితంగా సాధారణ ప్రసవాలు జరుగుతాయి కాబట్టి ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు ఎక్కువ జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పేషెంట్లకు వసతి సౌకర్యం సరిపోవటం లేదని గుర్తించి అదనపు వసతి ఏర్పాటు చేయాలని సూపరిండెంట్ ను ఆదేశించారు. ఈకార్యక్రమంలోసూపరిండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ ఆర్ఎంఓ కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఆడెపు కమల మధు ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,21 : కోరుట్ల పట్టణంలోని హాజీపూర బస్తి దావఖానలో 15,వ వార్డు కౌన్సిలర్ ఆడెపు కమల మధు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. వినాయక లిటిల్ స్టార్ పిల్లల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఆడెపు హర్షిత, డాక్టర్ ఆడెపు అనురాగ్ లు సుమారు 300 మంది చిన్న పిల్లలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆడెపు హర్షిత, డాక్టర్ ఆడెపు అనురాగ్ లు మాట్లడుతూ ముమ్ముందు మరిన్ని ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 15,వ వార్డ్ కౌన్సిలర్ ఆడెపు కమలమధు, 02,వ వార్డ్ కౌన్సిలర్ రేష్మా రఫీ, మజర్ పాషా, బస్తి దావఖాన డాక్టర్స్ శృతిలయ, స్టాఫ్ నర్సు దీప, మాదవి, ముక్రమ్ బేగ్, మూర్తజా అలీ బేగ్, ఆడెపు ఆనంద్, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# సాయి రామ ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు



తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూలై,21 : కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో ఆదివారం వ్యాస గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయినాథుడికి విశేష పూజలు, సాయి చరిత్ర పారాయణం చేశారు. ఆలయ అర్చకులు శ్రీ సాయినాధునికి ఫల, పంచామృత అభిషేకము, విశేష మధ్యాహ్న హారతి, పల్లకి సేవ, సూర్య హెూమము కార్యక్రమాలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి కే.కాంతారెడ్డి, సాయి చరిత్ర పారాయణ భక్తులు, వివిధ భజన మండలిల సభ్యులు పాల్గొని భజన కార్యక్రమం నిర్వహించారు.

### రియల్ శ్రీమంతుడుగా ప్రజల ఆశీస్సులు తీసుకుంటున్న మన జమ్మికుంట పట్టణ రియల్ శ్రీమంతుడు మా 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ ను ఆరాధిస్తున్న ఆరో వార్డు ప్రజలు,,






హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణం జూలై 21 తెలంగాణ కెరటం ప్రతినిధి: ఈరోజు హౌసింగ్ బోర్డ్ కాలనీలోని గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హౌసింగ్ బోర్డ్ వరద కాలువ నీటి ప్రవాహం పెరిగి పోతుండడంతో ఉదయం 6 గంటల నుండి వరద కాలువ వెంబడి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నడుస్తూ వరద కాలువలో వస్తున్న ప్లాస్టిక్ బాటిల్ సంచులు చెత్తను మున్సిపల్ సిబ్బందితో వరద నీరు సాఫీగా వెళ్లేటప్పుడు చేయడం జరిగింది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరెంటు స్తంభాలను మరియు ఇంటిపై ఉన్న వైర్లను ఎట్టి పరిస్థితుల్లో ముట్టుకోవద్దని సూచించడం జరిగింది

వార్డులో ఏమైనా కాలువలకు సంబంధించిన ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది మరియు ఈ ఆరో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ తనకంటూ ఉంటూ ఆరో వార్డ్ ప్రజల ఆశీస్సులు ఉండాలని వర్షాకాలం అనేది కాక ఆరో వార్డులో ఏ ఇంటికి ఆపద వచ్చినా తెలుసుకొని మరి నేనున్నానని ధైర్యం ఇచ్చి ఏకైక వ్యక్తిగా నిలిచిన ఆరో వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ అని అంటున్న ఆరో వార్డు ప్రజలు ఈ వర్షాకాలం తన నిద్ర ను కోల్పోయి రాత్రి రాత్రి ప్రతి ఇంటికి తమ టీం తో ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం సూచనలు ఇచ్చుకుంటూ ఆరో వార్డు ప్రజలకు మనో ధైర్యాన్ని కోల్పోయే వారికి దగ్గరుండి ధైర్యం చెప్పిన ఏకైక వ్యక్తిగా మరియు శ్రీమంతుడుగా వివరిస్తున్న ఆరో వాట్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ కుటుంబానికి ఎప్పటికీ ఆరో వార్డ్ ప్రజల ఆశీస్సులు ఉంటాయని మరియు రుణపడి ఉంటామని ప్రజలు అంటున్నారు

# బీటీ రోడ్డు మంజూరు చేయండి

**– ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సీపీఐ నాయకుల వినతి**





తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 21: పోతిరెడ్డి పల్లి నుండి పెద్దరాజుపేట వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ.. ఆదివారం చేర్యాల కు వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సీపీఐ నాయకుల వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. పోతిరెడ్డిపల్లి గ్రామం నుండి పెద్దరాజుపేట వరకు వెళ్లే రహదారి మట్టి రోడ్డు కావడంతో ఈ ప్రాంతం మీదుగా ప్రభుత్వ పాఠశాలకు, హైదరాబాద్, యాదగిరి గుట్ట, కొండపోచమ్మ, గజ్వేల్ తదితర గ్రామాలకు వెళ్లాలంటే ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, గత 10 సంవత్సరాలుగా సిపిఐ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు అధికారులకు వినతి పత్రాలు అందజేనప్పటికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. బీటీ రోడ్డు లేకపోవడం వల్ల కొద్దిపాటి వర్షానికే మట్టి రోడ్డు గుంతల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారైందని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఎమ్మెల్సీ నిధులనుండి రోడ్డు నిర్మించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్ రెడ్డి, సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఈరి భూమయ్య, ఏగుర్ల ఎల్లయ్య, ఈరి మల్లయ్య, తదితరులు ఉన్నారు.

# పెన్షన్ లేక అల్లాడుతున్న వృద్ధులు వితంతువులు ఇలాంటివి రాయడానికి చేతకాని రిపోర్టర్స్ పేరుకే రిపోర్టర్ పరిగి అసెంబ్లీ

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 21 దోమ మండల 33 గ్రామపంచాయతీలలో కనీస టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదో 5 తారీకు వరకు పింఛన్ వచ్చేది

ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండు గత మూడు నెలల నుండి 20 తారీకు వస్తే కూడా పింఛన్ రావడం లేదు వికలాంగులు వర్షాలు కురుస్తున్నవేళా డబ్బులు లేక తినడానికి తిండి లేక ఇంటి నుండి అడుక్కోడానికి కూడా వెళ్లాలంటే వర్షాల వల్ల ఇబ్బందికి గురవుతున్న వికలాంగులు చాలా బాధాకరమైన విషయంపెన్షన్ లేక,సతమౌతమవుతున్న వికారాబాద్ జిల్లా భారత వికలాంగుల సంఘం మీడియా కన్వీనర్ బోయిని చెన్నయ్య ఎంపీడీవో ఆఫీస్ ముట్టడిస్తాం కలెక్టర్ ఆఫీస్ ముట్టడిస్తామని విన్నవించడం ఎమ్మెల్యే క్యాంపస్ సెక్రటేరియట్ కి వెళ్లడానికి కూడా సిద్ధంగా ఉన్నాం చిత్తశుద్ధి ఉంటే ఎవరు వికలాంగులు ఎవరు సకలాంగులు కాంగ్రెస్ హయాంలోని దొంగ సర్టిఫికెట్లు పుట్టించుకొని పెన్షన్ తీసుకున్న వినియోధాలను సస్పెండ్ చేసి జైలుకి పంపియండి చాతనైతే నాని పేర్కొన్నారు...

# కోమటిపల్లి వడ్డెర కాలనీలో భారీ వర్షాలతో సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు.

**వారిని పరామర్శించి సహాయం అందజేసిన సురేష్ నాయక్.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో గల కోమటిపల్లి వడ్డెర కాలనీలో నివాసముంటున్న ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుందని మెదక్ నియోజకవర్గం లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు సురేష్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ కోమటిపల్లి వడ్డెర కాలనీలో వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. సమస్యల పైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బాలు, సురేష్ నాయక్, మోహన్, రమేష్ ల ఆధ్వర్యంలో ప్రతి నివాస గుడిసెలను తిరిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. గుడిసెల్లో నివాసం ఉంటున్న ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఉందని, రాత్రిపూట కరెంటు, నీళ్ల వసతులు లేవని ఆయన తెలిపారు. వెంటనే వడ్డెర కాలనీ ప్రజలను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తన వంతు సహాయం చేయడం జరుగుతుందన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి జులై 21 ఘనపూర్ మండలంలోనీ చాగల్ గ్రామంలో చేపూరి యాదగిరి (రిక్షా) మరణించారు. పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 2000 వేల రూపాయలను ఆర్థిక సాయం చేసిన పోగుల సారంగపాణి జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ స్టేషన్ ఘనపూర్ మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు జనగాం జిల్లా మున్నూరు కాపు సంఘ%శీ% అధ్యక్షులు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూరి ప్రభాకర్, ఆకుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఐలాపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు చేపూరి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్న రాజేష్, చేపూరి రాజేష్, ఇతర నాయకులు ఆకుల నరసింగం పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం.




తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 21: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో శారద ఫంక్షన్ హాల్ లో పట్టణ స్వర్ణకార సంఘంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో జిల్లాలో కార్పొరేట్ తరహాలో నూతనంగా వ్యాపారాలు ముందుకు రావడంతో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు సరైన పనులు లేక వారి బ్రతుకులు పట్టణాలలో గ్రామాలలో కుంటు పడుతున్నాయని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని స్వర్ణకార సంఘం నాయకులు సభ్యులు ప్రతి ఒక్కరు విధిగా సంఘలా అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని పేర్కొన్నారు. అదేవిధంగా స్వర్ణకార సంఘలా అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని స్వర్ణకార సంఘాలను అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేయాలనితెలిపారు. అదేమాదిరిగా గ్రామాల్లో ఉన్నటువంటి నిరుపేద స్వర్ణకారులను వెంటనే ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి సుంకోజు దామోదర్ చారి,మహంకాళి దేవాలయం చేర్మెన్ పాండురంగచారి పట్టణ స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షుడు కిష్టాపురం రామకృష్ణ చారి, ప్రధాన కార్యదర్శి సరాఫ్ ప్రశాంత్ చారి, ఉపాధ్యక్షుడు పూనా రవీందర్ చారి,కోశాధికారి మైలవరం వేణు చారి, ఉప కోశాధికారి మద్దూరి నవీన్ చారి, సహాయ కార్యదర్శి రాయరపు కిరణ్ చారి, సంఘం సభ్యులు మాజీ అధ్యక్షుడు ఎల్జిలక్ష్మీనారాయణ చారి,నరసింహ చారి మద్దూరి నవీన్ చారి, నెమలి శ్రీనివాస్ నక్క లక్ష్మీకాంత్, వంగల ముకుందం చారి,సరాపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ లో భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



తెలంగాణ కెరటం జులై 21 దర్మపురి నియ్జెజక వర్గ ప్రథినిది: గురుపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. మండల కేంద్రంలో ని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రజలు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో వేడు కల్లో పాల్గొన్నరు ఈ గురుపౌర్ణమి సందర్బంగా ఆలయంకు వచ్చినా భక్తులకు బండారి గంగాధర్ లావణ్య దంపతుల కుమారుడు సాయి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో అన్న దానం చేశారు. అనంతరం అన్న దాన దంపతులకు ఆలయ కమిటీ చైర్మన్ మేరుగు నరేష్ గౌడ్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామి వారి చిత్ర పటం అందజేసి శ్యాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,జూపాక కిరణ్,కొండ లక్ష్మీ నారాయణ, సాగాని శ్రీనివాస్, లకుమల్ల సాయి,ఆలయ అర్చకులు లక్ష్మి నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 21 : బెజ్జంకి మండల కేంద్రంలోని గీతాశ్రమ పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున బెజ్జంకి లయన్ భవన్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్ననాటి జ్ఞాపకాలను స్నేహితులు ఒకరికొకరు గుర్తు చేసుకొని, ప్రస్తుతం ఉంటున్న ప్రాంతాలు, వారి కుటుంబాల గురించి మాట్లాడుకుని ఆనందంగా ఆట, పాటలతో సందడిగా గడిపారు. అనంతరం నాటి గురువులైన గీతాశ్రమ పాఠశాల కరెస్పాండంట్ నారెడ్డి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు చీపురుశెట్టి మోహన్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2001-02 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి గడ్డం కాశీనాథ్.

**- భారతీయ జనతా పార్టీ ఓ బి సి మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జూలై 21:భారతీయ జనతా పార్టీ ఓబిసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బీసీ డిక్లరేషన్ ఉద్యమాన్ని మెదక్ జిల్లా ఓబీసీ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో తాసిల్దార్లకు వినతి పత్రాలు ఇచ్చే ఉద్యమాన్ని సోమవారంనిర్వహించనున్నది. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీల అందరికీ ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల లోపు కుల గణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీ లందరికీ రిజర్వేషన్లు పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన100 రోజుల్లోపే రెండవ దశ గొర్రెల పంపిణీకి సంబంధించి రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ మరచి గొల్ల కురుమలను తప్పుదోవ పట్టించిన సీఎం రేవంత్ రెడ్డి బీసీసబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లో చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20 వేల కోట్ల రూపాయల చొప్పున ఒక లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి, ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం ఎం.బి.సి కులాల కోసం ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖను ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారులకు ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచి కత్తు లేకుండాపది లక్షల రుణాలు ఇస్తాను. అని రేవంత్ రెడ్డి ఎక్కడ బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా ఆరు నెలల్లో ఇస్తామని బీసీ యువతను ఉ ద్యోగాలకు అర్హత లేకుండా చేస్తున్న ముఖ్యమంత్రిని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ప్రశ్నిస్తుంది. సమయం గడుస్తున్నప్పటికీ రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా బిడ్లు ఆహ్వానించి 100 కోట్ల స్కాంకు అవినీతికి తెరలైపిన కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్,మున్నూరుకాపు, గంగపుత్ర, గౌడ కులస్తులకు, పద్మశాలి,విశ్వకర్మ,రజక సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు తీసుకోలేని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అన్ని తహసిల్దార్ కార్యాలయంలో తహసీదారులకు వినతి పత్రాలు అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడానికి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ కంకణం కట్టుకుంది. మెదక్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ తెలిపారు.

# నల్లమల అందాలు వీక్షణ- అక్కమహాదేవి గుహలను సందర్శించిన ఎమ్మెల్యే.

**- ఆకట్టుకున్న అక్కమహాదేవి గుహలు.**
**- నల్లమల పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు చేపట్టనున్న.**
**- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ.**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండల పరిధిలోగల అక్కమాదేవి గుహలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సందర్శించారు. అనంతరం కృష్ణా నదిలో బోటులో విహరిస్తూ నల్లమల అందాలను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచుటకు ప్రభుత్వం ప్రణాళిక బద్దంగా చర్యలు. తీసుకుంటామని బోటింగ్ ద్వారా దట్టమైన అడవులు, ఎత్తైన కొండలు, కృష్ణానది అందాలను వీక్షిస్తూ గుహల సమీప ప్రదేశానికి చేరుకున్నారు. నల్లమల అడవుల్లో అతి విశాలమైన రాతి గుహల్లో సుదీర్ఘకాలం తపస్సు చేసిన 12వ శతాబ్దపు కర్నాటకలోని వీర శైవ భక్తి ఉద్యమంలో ప్రముఖురాలు, తత్వవేత్త అక్కమహాదేవి విగ్రహాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో ఆకట్టుకునే జలపాతాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు కనువిందు చేసే ప్రకృతి అందాలెన్నో ఉన్నాయని అన్నారు. సహజ సిద్ధంగా ఏర్పడిన అక్క మహాదేవి గుహలు పర్యాటకులకు ఎంతో ఆకట్టుకుంటున్నాయని, ముఖ్యంగా ఈ గుహల ప్రవేశద్వారం పై ఉన్న సహజ శిలాతోరణం అద్భుతం అని అన్నారు. కొన్నాళ్ల ఈ గుహలో తపస్సు చేసిన తర్వాత శివ భక్తురాలైన అక్కమహాదేవి ఈ గుహలకు సమీపంలోని కదలి వనంలో ఆ శ్రీశైల మల్లికార్జునకి అంకితమై అయినట్లు చారిత్రక ఆధారాల వల్ల తెలుస్తుందన్నారు. నల్లమల ప్రాంతం అటవీ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో భాగంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మంత్రులు ఉమ్మడి జిల్లాలోని ఎమ్మెల్యేలతో కలిసి ఇటీవల నల్లమల అటవీలోని వివిధ ప్రాంతంలను సందర్శించారని గుర్తు చేశారు. మౌలిక సదుపాయాలను కల్పించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి ప్రభుత్వం దశలవారీగా చర్య చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వెంట అమ్రాబాద్ అచ్చంపేట కాంగ్రెస్ నాయకులు, పోలీస్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# గురువులను పూజించిన తాండూర్ 24 వ వార్డు కౌన్సిలర్ కుమార్తె







తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా తాండూర్ ప్రతినిధి 21: తాండూరు 24 మున్సిపల్ కౌన్సిలర్ శ్రీకాంత్ శ్రీలత పేర్కొన్న విషయం కోటి జీవులకు మార్గం ఈ గురువు లేనిదే సమాజమే లేదు దైవచింతనని హిందూధర్మం సాయిపూర్ లోని యోగ గురువైనటువంటి రాధిక గురువుగారిని వాళ్ళ విద్యార్థులు ఉపాధ్యాయురాలని సాహూ శ్రీ సాన్వి, సాహు శ్రీ సాహితీ, గాయత్రి, శివాని , ఆశ్రిత, పలువురు విద్యార్థులు సన్మానించి వారి యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు...

# ఘణపురం ఆనకట్టను సందర్శించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి.


**వర్షాల వల్ల ప్రమాదాలు జరగకుండా చూడాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.**



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: మెదక్ జిల్లా ఎస్పీఉదయ్ కుమార్ రెడ్డి, మెదక్ జిల్లా ఎడపాయల దేవాలయం వద్ద గల ఘణపురం ఆనకట్టను సందర్శించి వర్షాల వల్ల ఏర్పడే ప్రమాదాల గురించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, పాపన్నపేట ఎస్.ఐ.నరేష్, ఏఎస్ఐ సంగమేశ్వర్ సిబ్బంది పాల్గొన్నారు



# ఉచిత నోట్ బుక్స్ పంపిణీ



తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లలో చదువుకునే విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసినట్లు టిఆర్ఎస్వి నాయకుడు ఇమ్మడి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు మాధవిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని సూచించారు.

# అఖిల భారతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించిన డా. పట్లోల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు ఖేడ్



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండలం లోని మోర్గి చౌరస్తా లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లీకార్జున్ ఖర్గే గారి జన్మదిన వేడుకలు కార్యకర్తలతో కలిసి జరిపిన డా. పట్లోల్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు నారాయణఖేడ్లి అనంతరం కార్యకర్తలతో కలసి కేక్ కట్ చేసిన శాసనసభ్యులు మరియు ఈ కార్యక్రమంలో మాణిక్ రావు మండల అధ్యక్షులు, గుండేరావు పాటిల్,శ్రీకాంత్ పిఎసిఎస్ ఛైర్మెన్,అంజి రెడ్డి.వైస్ చైర్మన్, జ్ఞానోబా పాటిల్,నారాయణ జాదవ్,బస్వరాజు, సంజూ పాటిల్,నరసప్ప మాజీ ఎంపిటిసి,శ్రీనివాస్ రెడ్డి, సంతోష్,హన్మంతు,తదితర నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# మోర్తాడ్ ముసలమ్మ చెరువును పరిశీలించిన కార్యదర్శి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సభ్యులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 : నిజామాబాద్ జిల్లామోర్తాడ్ మండల కేంద్రంలో గల ముసలమ్మ చెరువు జిల్లాలోనే అతి పెద్దదని అని స్థానికులు పేర్కొంటారు. వాతావరణ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోర్తాడ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ తోపాటు, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు నూతుల రాజేందర్, సబ్బాని సంపత్ లు కలిసి ఆదివారం మోర్తాడ్ ముసలమ్మ చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. చెరువులోకి వరద నీరు, వర్షపు నీరు వచ్చి చేరిందా లేదా, ఒకవేళ వర్షపు నీరు, వరద నీరు వచ్చి చేరితే ఎలా చర్యలు చేపట్టాలి అనే విషయంపై చర్చించారు. ముందస్తుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముసలమ్మ చెరువును పరిశీలించడం అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

# రేణు శ్రీ కి మెరుగైన వైద్యం అందించాలి.

**- శ్రీ చైతన్య యజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**
**- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎం శంకర్ నాయక్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (జులై 21): హైదరాబాద్ లోని కొత్తపేట ప్రాంతంలో ని శ్రీ చైతన్య కాలేజీలోచదువుతున్నటువంటి రమావత్ రేణు శ్రీ, బైపిసి ఇంటర్ రెండవ సంవత్సరం . మార్కులు తక్కువ వస్తున్నాయని నేపంతో కాలేజీ యాజమాన్యం ఒత్తిడి చేయడం వల్ల శనివారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని, వైద్యానికి అయ్యే ఖర్చు శ్రీ చైతన్య యజమానిమే భరించాలని, తెలంగాణ గిరిజన సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం , చేదురుబావి తండకు చెందిన గిరిజన విద్యార్థి రేణు శ్రీ. శ్రీ చైతన్య కాలేజీ యాజమాన్యం పిల్లలతో చెలగాటమాడుతూ మార్కుల వేట కోసం తమ ఆర్థిక దోపిడీని కొనసాగించడం కోసం పిల్లల మీద ప్రయోగం చేస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారు అన్నారు. ఇటువంటి కాలేజీని తక్షణమే తమ గుర్తింపును రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పక్షాన నిలబడాలని వారు అన్నారు. ఆత్మహత్యకు పాల్పడ్డ రేణు శ్రీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని మెరుగైన వైద్యం అందించాలని యాజమాన్యం పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టరీత్యా చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అమ్మాయి పక్షాన పోరాటం చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమని పోలీసు శ్రీ చైతన్య యజమాన్యం వైపు ఉత్తస్తు పలకడం దుర్మార్గమన్నారు. అమ్మాయికి మెరుగైన వైద్యాన్ని అందించి ఆర్థికంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వారు కోరారు

# సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు



తెలంగాణ కెరటం:నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ గుర్రపు సుశీల అంజయ్య కుటుంబ సభ్యులతో కలిసి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు అలాగే పాడి పాంట్టలు బాగా పండాలని సాయిబాబా ని కోరుకున్నాను ఈ కార్యక్రమంలో భక్తులు. పలువురు నాయకులు పాల్గొన్నారు

# నేడు సంగారెడ్డి బిజెపి నూతన కార్యవర్గం ఎంపిక.

**సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదేల మాణిక్యరావు.**

తెలంగాణ కెరటం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన ప్రతినిధి జులై 21: భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి విచ్చేయనున్నారు. కావున జిల్లా కార్యవర్గ సమావేశానికి సంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ జడ్పీ చైర్మన్లు, మాజీ డిసిసిబి చైర్మన్లుపాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పదాధికారులు, జిల్లా పదాధికారులు,సీనియర్ నాయకులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,రాష్ట్ర,జిల్లా మోర్చా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,అసెంబ్లీ మరియు పార్లమెంట్ కన్వీనర్లు, కో కన్వీనర్లు,జెడ్పిటిసిలు,మాజీ జెడ్పిటిసిలు,ఎంపీపీ, మాజీ ఎంపీపీ లు,కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు,సర్పంచులు, ప్రజాప్రతినిధులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,మండల మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు. జులై 22 సోమవారం సమయం ఉదయం 9 గంటలకు, స్థలం. జిల్లా కార్యాలయం. సంగారెడ్డి జిల్లా వోదెల మాణిక్ రావు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు.

# ప్రజల గొంతుక మల్లికార్జున ఖర్గే..

**- ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు ముదిరాజ్..**



తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :-ప్రజా సమస్యల పై పార్లమెంట్ లో అలుపెరగని పోరాటం చేస్తున్న మహానేత ప్రజా గొంతుక మల్లికార్జున ఖర్గే అని మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని బెంగళూరులోని ఆయన నివాసంలో మాజీ సీఎం వీరేంద్ర పాటిల్ కుమారుడు కైలాష్ణత్ పాటిల్,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మాల బి నారాయణ్ రావు, కేపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజ్ గోపాల్ రెడ్డి గార్లతో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలబడి పార్లమెంట్ లో కాంగ్రెస్ పక్షాన తన గొంతుక వినిపిస్తున్నడన్నారు. మతతత్వ రాజకీయాలను దీటుగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని కొనియాడారు. గాంధీ కుటుంబానికి అండగా నిలబడి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గత పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గట్టి పోటీ ఇచ్చి మంచి ఫలితాలను రాబట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఖర్గే నాయకత్వంలో రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరిన్ని విజయాలను సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సీఎం ధారాంసింగ్ కుమారులు జీవరాగి ఎమ్మెల్యే %ణతీ%. అజయ్ు ధారాంసింగ్ గారితో మర్యాదపూర్వకంగా బేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివ శరణప్ప కొబ్బల్, బీమన్న చిత్తపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,సవారీ నర్సిములు ముదిరాజ్ చించొలి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జనార్దన్ ముదిరాజ్ బ్లాక్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ చించొలి, జగన్నాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీ రవీంద్ర నాటికర్, శ్రీ విజయ్ కుమార్ షాబాద్ ,శ్రీ. హెచ్ ములుగప్ప, వివిధ నియోజికవర్గల నుంచి దక్షిణ భారత కోలి సమాజ్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సారు... మేము ఏం పాపం చేశాము..

- ఆదివాసులను పట్టించుకునే నాధుడే లేడా...
- మా ఓట్లు కావాలి కానీ అభివృద్ధి మాత్రం చేయరు
- భారీ వర్షంలో మునిగిన ఊరు... పట్టించుకోని పాలకుడు, అధికారులు..
- జ్వరాలతో బారిన పడిన గ్రామస్తులు... పట్టించుకోని వైద్యులు..
- ఆదివాసి గ్రామంపై ఎందుకింత చిన్నచూపు..









తెలంగాణ కెరటం,జులై 21: కౌటాల : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం లోని కడంబ గ్రామం ఎడతెరపని వర్షంలో గ్రామానికి గ్రామమే మునిగిపోవడం జరిగింది.. గత నాలుగు సంవత్సరాల నుంచి అధికారులకు, పాలకులకు గ్రామస్తులు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఆదివారం భారీ వర్షంతో గ్రామంలోని ఇళ్లలో నీళ్లు చేరి చాలా చోట్ల ఇండ్లు మునిగిపోయాయి, నిత్యవసర సరుకులు తడిసి ముద్దాయి, తినడానికి ఏమీ లేకుండా వేసుకోవడానికి బట్టలు తడిసిపోవడంతో ఇండ్లలో నడుము లోతు నీళ్లు చేరి నిద్రించడానికి స్థలం లేక నిద్రలేని రాత్రులతో పాటు తినడానికి తిండి లేకుండానే చిన్న పాపలతో ఎన్నో రోజులు గా పస్తులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గతంలో ఎన్నో సార్లు అధికారులకు ఎమ్మెల్యే లకు గ్రామం గోడు వినిపించిన, ఎవరు కూడా పట్టించుకోకపోవడంతో భారీ వర్షం వలన నీటిలో మునిగే కష్టాలు పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు.మా గ్రామం ఆదివాసుల గ్రామమనే చిన్న చూపు చూస్తున్నారా...? ఆదివాసుల ఓట్లు అయితే కావాలి కానీ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ఎందుకు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు పాలకులు అధికారులపై తీవ్రంగా విమర్శిస్తున్నారు...., ఎవరికైనా అత్యవసరంలో పరిస్థితుల్లో అంబులెన్స్ కానీ అధికారులకు సమాచారం చరవాణి ద్వారా అందిస్తామంటే , గ్రామంలో సిగ్నల్ లేకపోవడం ఇది ఒక పెద్ద సమస్యగా మారిందని ఈ సందర్భంగా తెలిపారు. భారతదేశం స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా మా గ్రామానికి ఇప్పటివరకు స్వతంత్రం రాలేదని ఆదివాసు లు ఏం అన్యాయం చేశారని గ్రామని పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. వైద్యం లేక నాటువైద్యమే శరన్యమే... కడంబ గ్రామంలో వైద్య సదుపాయం లేదు, పురిటి నొప్పులతో బాధపడేవారి గర్భిణులకు పౌష్టిక ఆహారం కానీ ప్రాథమిక వైద్యం చేపిద్దాం అంటే ఏఎన్ఎం లు ,వైద్యులు మా గ్రామంలో ఎవరు రారు, జ్వరం వస్తే ఎన్నో రోజులు జ్వరంతోనే బాధపడుతూ ఉంటాము.అత్యవసర పరిస్థితుల్లో వైద్యులకు కానీ 108 అంబులెన్స్ కు ఫోన్ చేద్దామంటే సిగ్నల్ లేకపోవడం గమనార్హం. వైద్యులు రాకపోవడంతో నాటువైద్యంతోనే వైద్యం కొనసాగుతున్నామని గ్రామస్తులు తెలిపారు.

### బడి గంట మోగేది లేదు...

డిజిటల్ యుగంలో ప్రపంచ దేశాలన్నీ ఏఐ టెక్నాలజీతో దూసుకుపోతూ ఉంటే .. మా గ్రామంలో బడి ఉన్న లేని పరిస్థితి నెలకొంది.. ఉపాధ్యాయులు రారు, గ్రామ పిల్లలకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడమే తప్ప అవగాహన సదస్సులు గానీ అవగాహన కల్పించకపోవడం విడ్డూరం.. ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తే సెల్ ఫోన్ తోనే కాలక్షేపం చేయడం తప్ప ఒక అక్షరం ముక్క నేర్పించే పరిస్థితులు లేదు. పట్టించుకునే నాధుడే లేకపాయే.

### మంచినీటి జాడే లేదు... పచ్చని నీళ్లతో పరేషాన్..

వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్నా గ్రామాలో బ్లీచింగ్ పౌడర్ వెయ్యని అధికారులు, భారీ వర్షానికి చేతి పంపు (బోరింగ్) లో నుంచి పచ్చని నీళ్లు వచ్చిన పట్టించుకోని పాలకులు, అధికారులు, పచ్చని నీళ్లనే కలుషితమైన నీరు గ్రామ ప్రజలు తాగి అనారోగ్యానికి గురవు తున్నారు. గ్రామాలలో రహదారుల వెంబడి నాళీలు లేకపోవడంతో రహదారుల పైన మురుగునీటి ప్రవహిస్తూ ఉంది. నిల్వతో ఉన్న మురికి నీటి నుంచి విపరీతమైన కంపు కొడుతోంది, మురుగు నీటిలో బ్లీజింగ్ పౌడర్ వేయకపోవడంతో దోమలు,ఈగలు వాలి దోమలతో జ్వరాలు పిడబిగిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి మా గోడును విని మాకు అన్ని సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# హామీలు అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి: బొడ్ల బాల్ రాజు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 20: చ్చిన హామీలు అమలు కాంగ్రెస్ తోనే సాధ్యము అని, రైతు బాంధవుడు మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని జూకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు బొడ్ల బాల్ రాజు అన్నారు. ఆయన ఆదివారం నాడు మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వా%శీ% అని రేవంత్ రెడ్డి నిరూపించుకున్నారని ఆయన అన్నారు. రైతు రుణమాఫీ పట్ల రైతులు గ్రామాల్లో పండుగ చేసుకుంటున్నారని ఆయన అన్నారు. మూడు విడుదలుగా లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆగస్టు 15వ వరకు అందరికీ అందజేస్తుందని ఆయన అన్నారు. 31 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి కి జూకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావుకు జూకల్ నియోజకవర్గం రైతుల తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బెహరన్ లో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ౧-బాల్కొండ కాంగ్రెస్ ఇంచార్జి నాయకులు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 : నిజామాబాద్ జిల్లామెండోరా మండల కేంద్రానికి చెందిన మాకూరి వినోద్ గల్ఫ్ దేశమైన బెహరన్ లో గత నాలుగు రోజుల క్రితం మృతి చెందిన మాకూరి వినోద్ కుటుంబాన్ని బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సందర్శించి ఆదివారం పరామర్శించారు. గల్ఫ్ లో మృతి చెందిన మాకూరి వినోద్ మృతదేహాన్ని , స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం తరఫున కృషి చేస్తానని, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యాన్ని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వచ్చేనెల 5లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 21 చ్చే నెల ఆగస్టు 5 లోపు అర్హులైన రైతులందరూ రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జుక్కల్ వ్యవసాయాధికారి నవీన్‌కుమార్ తెలిపారు. జూన్ 28, 2024 వరకు ధరణి పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుని డిజిటల్ పట్టా పొందిన రైతులు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆయన తెలిపారు. రైతులందరూ వ్యవసాయశాఖ కార్యాలయంలో గాని, గ్రామాల వారీగా ఏఈఓలకు గాని పట్టా పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్సు, నామిని ఆధార్‌కార్డు జిరాక్సులు జతపర్చాలని, ఇది వరకే దరఖాస్తు చేసుకున్న రైతులు సవరణ గాని,నామినీ పేర్లు మార్చవలసి ఉంటే మార్చుకునే అవకాశం ఉందని, ఇట్టి అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మక్తల్ లో భావాసర్ సమాజ్ మహిళలు ఘనంగా గోరింటాకు పండుగ



తెలంగాన కెరటం నారాయణపేట ప్రతినిధి: నారాయణ పేట్ జిల్లా మక్తల్ లో శ్రీ నల్లజానమ్మ దేవాలయంలో ఘనంగా గోరింటాకు పండగ జరుపుకున్నారు, భవసార క్షత్రియ మహిళలు ఈ పండుగ విశిష్టత గురించి భవాసర్ క్షత్రియ సమాజ్ ప్రెసిడెంట్ నౌలే రంజన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో ఈ మెహేంది పండుగ మహిళలు ఎక్కువగా జరుపుకుంటారు అంటూ ఆమె తెలిపారు, గోరింటాకు పండుగ అంటే గోరింటాకు ఎలా పుట్టింది అంటే గౌరీ అమ్మవారు రక్తపు బొట్టు నుంచి ఈ గోరింటాకు చెట్టు పుట్టిందని కాబట్టి గోరింటాకు అంటే కచ్చితంగా మహిళలు గోర్లకు పెట్టుకుంటారు కాబట్టి దానినే గోరింటాకు అని అంటారు, వర్షకాలంలో గోర్లు పుచ్చుకోవడం, క్రిమి కీటకాలు చేతుల్లోకి పోవడం, జరుగుతుంది కాబట్టి మన పూర్వీకులు ఈ గోరింటాకు సాంప్రదాయాన్ని కనిపెట్టారంటూ ఆమె తెలిపారు, గోరింటాకు పెట్టుకోవడం వలన వంటిలోని వేడిని తీసేసి చల్లగా పెడుతుందని అలాగే చేతికి యాంటీబయాటిక్ గా గోరింటాకు పని చేస్తుంది అని ఆమె తెలిపారు,ఈ కార్యక్రమంలో భవసార సమాజ్ వైస్ ప్రెసిడెంట్ మహేంద్ర కార్ విజయలక్ష్మి,సెక్రటరీ నౌలే అనసూయ,కోశాధికారి సరితా, జాయింట్ సెక్రెటరీ నిమ్కర్ మాధురి, కమిటీ మహిళలు బాసూత్కర్ లక్ష్మి, బోడికే పద్మ,డగే విజయ లక్ష్మి, అనిత,అరుంధతి, బొడికే మాధురి,అషు, రేణుక బాయి, రంగ్దళ్ గాయత్రి, తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట పాత్రికేయులకు సన్మానం



గురుపూజోత్సవంను పురస్కరించుకొని మండల పాత్రికేయులకు సన్మానం చేసిన ఎస్సై సతీష్ కుమార్ తో పాటు నాయకులు . ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు రెడ్డబోయిన హరికుమార్(వార్త),మునిని విరయ్యగౌడ్ (ఆంద్రజ్యోతి) మంచాల సంతోష్ (సూర్య), , , బిక్షపతి(సాక్షి), వేకల శ్రీనివాస్ రెడ్డి(ఆంద్రప్రభ),మాల్యాల బాలనర్సయ్య (జనంసాక్షి), ,గర్ణపల్లి కరుణాకర్ (ఈనాడు),పంబాల మల్లేషం(మనం),సందెల సిద్దులు(నవతెలంగాణ),తెలుకంటి శ్రీనివాస్(ప్రజపక్షం) గంట తిరుమల్ రెడ్డి(వెలుగు),తాటిశెట్టి బాస్కర్(ఎస్ఎస్.సి చానల్),కొనేటి స్వామి(మనతెలంగాణ)తెలుకంటి మురళి (నమస్తే తెలంగాణ) తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపై ప్రమాదకరమైన గుంతను పూడ్చిన యువకులు అభినందించిన గ్రామస్తులు వాహనదారులు




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూలై 21: నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బట్టాపూర్, ఎల్కటూర్ గ్రామాల మధ్య గల రోడ్డుపై ప్రమాదకరమైన భారీ గుంత ఏర్పడింది. వర్షాకాలం కావడంతో ఈ గుంత వలన నిత్యం ప్రయాణించే వాహనదారులు ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా బట్ట పూర్ యువకులు కాంక్రీట్ సిమెంట్ కలిపి గుంతను పూడ్చివేశారు. గతంలో ఈ గుంత వలన ఎందరో ప్రమాదానికి గురయ్యారని, ఈ సారి వర్షాకాలంలో ప్రమాదానికి గురి కాకుండా ముందస్తుగా గుంతను పూడ్చి వేసినట్లు బట్టాపూర్ గ్రామ యువకులు తెలిపారు. దీంతో బట్ట పూర్, ఎల్కటూర్ గ్రామస్తులు, రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు సైతం యువత చేసిన పనికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువకులు దయానంద నాయక్, భూషణ వేణి గంగాధర్ యాదవ్, నరసయ్య యాదవ్, అశోక్, కుందేలభూమేష్, మనోజ్, రమేష్ గౌడ్, ఇమామ్, నూకల గంగాధర్, కాటిపల్లి సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


# పోలీస్ అవుట్ పోస్ట్ నగాల్ గిద్ద పోలీస్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఖేడ్ శాసన సభ్యులు డా.పట్లోల్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం: నాగలిగిద్ద నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ అభివృద్ధిలో నాగలిగిద్ద మండలంని ముందు ఉంచుతాం.ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డినాగల్గిద్ద మండలం మొర్గిచౌరస్తాలో పోలీస్ అవుట్ పోస్ట్ ను శంకుస్థాపన అనంతరం శిలపలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే. మారుమూల మండలమైన నాగలిగిద్ద మండలాన్ని అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు.మండల పరిధిలోని మోర్గి చౌరస్తాలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద పోలీస్ అవుట్ పోస్టును శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ త్వరలో నాగలిగిద్ద మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేటట్లు భవన సముదాయాన్ని నిర్మిస్తామన్నారు అనంతరం అప్పట్లో మా నాన్న గారు అయిన శాననసభ్యులు నారాయణఖేడ్ పట్లొల్ల.కిష్ట రెడ్డి గారు ఇట్టి శంకుస్థాపన చేయడం జరిగింది కానీ అనంతరం కొంత కాలానికి మా నాన్న గారు మరణించడం జరిగింది అనంతరం వెరే నాయకులు ఈ కార్యాలయాన్ని వాడుకలోకి తీసుక రాలేకపోయారు కానీ నేను మా నాన్న చేపట్టి కార్యం నేను పూర్తి చేయడం నాకు ఎంతగానో సంతోషంగా ఉంది అన్నారు

ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి. మరియు వివిధ మండలాల ఎస్ ఐ లు మరియు దుర్గ ప్రసాద్ డి ఈఈ మరియు మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు. పి ఎస్ ఎస్ సి చైర్మన్ శ్రీకాంత్. సీనియర్ నాయకులు గుండె రావు పటేల్. వినోద్ పటేల్. అంబాజీ సంతోష్. మనోహర్ పటేల్ బసవరాజ్ అంబాజీ సంతోష్ ,అంజి రెడ్డి, నర్సప్ప మాజీ ఎంపిటిసి,శ్రీకాంత్ స్వామి,శ్రీనివాస్ రెడ్డి,సంజూ పాటిల్,మనోహర్ పాటిల్,నారాయణ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 21: రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువప్రాంతాల నుంచి గోదావరికి భారీ వరద వస్తోంది.దీంతో భద్రాచలం వద్ద నీటిమట్టం 43 అడుగులకు చేరింది. ఈ క్రమంలో అధికారులు భద్రాచలందగ్గర మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు.లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. దిగువపోలవరానికి 8,85,224 క్యూసెక్కుల నీటిని విడుదలచేశారు.

# పిట్లం సాయిబాబా మందిరంలో అభిషేకాలు అర్చనలు



తెలంగాణకు కెరటం పిట్లం ప్రతినిధి జూలై 21 కామారెడ్డి జిల్లా పిట్ల%శీ% మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి పురస్కరించుకొని అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించినట్లు అలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బాబాను సందర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ పూజారి తెలిపారు. గురు పౌర్ణమి పురస్కరించుకొని పిట్లం మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి దంపతులు సాయిబాబాకు బంగారం బొట్టు ను కానుకగా అందించారుఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సాయి బాబా ఆలయంలో భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు



తెలంగాణ కెరటం బెజ్జంకి మండలం జులై 21 : గురు పౌర్ణమి పర్వదినంను పురస్కరించుకుని బెజ్జంకి మండల కేంద్రంలోని సాయి బాబా ఆలయంలో ఆదివారం వ్యాస గురుపౌర్ణమి వేడుకలను మండలంలోని ప్రజలు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథునికి ప్రత్యేక పూజలు చేసి, సాయి చరిత్ర పారాయణం చేశారు. ఆలయ పూజారి శ్రీ సాయినాథునికి ఫల, పంచామృత అభిషేకము, పూలతో అలంకరణ, మధ్యాహ్న హారతితో పాటు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భజన కార్యక్రమం, మంగళ హారతులతో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. భక్తులకు అన్న దాన కార్యక్రమము ఏర్పాటు చేశారు. అనంతరం అన్న ప్రసాద దాతలు నార్ల భూమలింగం–శ్రీవాణి దంపతులను ఆలయ అభివృద్ధి కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా భక్తులు, మహిళలు, భజన మండలి భక్తులు, మండలంలోని ప్రజలు పాల్గొన్నారు.



# ప్రముఖ కవి,పాటల రచయిత , గాయకుడు జయరాజ్ ని పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో జూలై 21: ఇటీవల అనారోగ్యానికి గురైన ప్రముఖ కవి,పాటల రచయిత , గాయకుడు జయరాజ్ ని నిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్ జయరాజ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.జయరాజ్ త్వరగా కోలుకుని బయటకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు...

# రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ..



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి అన్నారం క్లస్టర్ పరిధిలోని మద్దికుంట అన్నారం గ్రామాల రైతులు జూన్ 28, 2024 నాటికి కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి జి. శ్రీనివాస్ తెలిపారు, రైతు బీమా పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు వయోపరిమితి 18 ఏళ్ల నుండి 59 ఏళ్ల వయసు ఉన్న రైతులు అర్హులని తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు వివరాలతో జిరాక్స్లు రైతు బీమా దరఖాస్తులు ఫారం నింపిన తర్వాత ఏ ఈ ఓ కు అందజేయాలని తెలిపారు. ఆగస్టు 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ శ్రీనివాస్ తెలిపారు.రైతు బీమా పథకంలో సవరణలు ఉంటే ఇది వరకే నమోదు చేసుకున్న రైతులు ఏవైనా మార్పులు ఉంటే సరిచేసుకోవాలని మరియు ప్రమాదవశాత్తు నామిని చనిపోయిన కొత్త నామిని మార్పు కొరకు వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# చేర్యాల ప్రాంతాన్ని జనగామ జిల్లాలో కలుపుకుందాం

- తపాస్ పల్లి రిజర్వాయర్ నీటి తరలింపును అడ్డుకుంటాం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జులై 21 : చేర్యాల, మద్దూరు, కొమురవేల్లి దూల్మిట్ట మండలాలను జనగామ జిల్లా లో కలిపి అభివృద్ధి చేసుకుందామని పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఆదివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న అనంతరం చేర్యాల లోని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తో కలిసి తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. జనగామ నియోజకవర్గానికి ఏ సంబంధం లేనటువంటి వ్యక్తి పల్లా రాజేశ్వర్ రెడ్డి దొంగ ఓట్లతో గెలవడంతోపాటు యూనివర్సిటీలు పెట్టి అక్రమంగా దోచుకుని డబ్బులు సంపాదించాడని ఆరోపించారు. తపాస్ పల్లి రిజర్వాయర్ నీటిని సిద్దిపేటకు తరలిస్తూ ఈ ప్రాంతానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. ఆ నీటితో జనగామ నియోజకవర్గంలోని చెరువులు, కాలువలు, కుంటలు నింపి సస్యశ్యామలం చేద్దామని అన్నారు. కేసీఆర్ పాలనలో కొమురవెల్లి మల్లన్న, యాదగిరిగుట్ట నరసింహస్వామి, భద్రాచలం రామన్న కూడా పరేషాన్ లో ఉన్నారని, నేడు విముక్తి జరిగిందన్నారు. నాలుగు మండలాలను జనగామలో కలిపితే అన్నిటికి సౌకర్యంగా ఉంటుందని దీనికి ఎంపీ, డిసిసి అధ్యక్షులు, తమ సహకారం కూడా ఉంటుందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, రైతాంగానికి 2 లక్షల రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజా ప్రభుత్వంగా నిలిచిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపించాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తైక్వాండో పోటీలు..


- ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2024
- జవహర్ నగర్ విద్యార్థుల విజయకేతనం..



కాప్రా / జవహర్ నగర్, జులై 21 (తెలంగాణ కెరటం): కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఆదివారము మొదటి ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్షిప్ 2024 తైక్వాండో పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా జవహర్ నగర్ నుండి నలుగురు విద్యార్థులు ముగ్గురు కోచ్ లు పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుపొందారు. ఎస్.రేవంత్ గౌడ్ గోల్డ్ , కే మహేష్ సిల్వర్ బహుమతులు సాధించారు. పూమ్స్ లో నవ్య సిల్వర్, అరుణ్ తేజ గోల్డ్ బహుమతులు సాదించారు. కోచ్ లు కే నరేందర్, ఎమ్ అనిల్, సిహెచ్ గురు పూమ్స్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారు.

# మేడ్చల్ మున్సిపాలిటీలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ

- ఫలహార బండి ఊరేగింపు..
- ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజిగిరి, జూలై 21 (తెలంగాణ కెరటం): మేడ్చల్ మున్సిపాలిటీ లో నిర్వహించిన బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే వేడుకల్లో బోనాల పండుగ ఒకటని బోనాల పండుగ ఒక ఇంటికో ఒక గల్లీకి మాత్రమే పరిమితం కాదని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సమాజం మొత్తం ఒక్కదాటిపై ఉండి జరుపుకునే పండుగ బోనాలు అని తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.

# ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి కర్ణాటకలో నేడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గౌరవనీయులు మల్లిఖార్జున ఖర్గే పుట్టినరోజు సంధర్భంగా బెంగళూరులోనీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అనంతరం కార్గే తో తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై నారాయణపేట జిల్లా రాజకీయాలపై మక్తల్ నియోజకవర్గంలో ఏర్పడిన సమస్యలు రాజకీయ పరిణామాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

# రైతు సోదరులకు మరియు ప్రజా ప్రతినిధులకు నమస్కారం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21: రైతు బీమా – 2024–25 గాను ధరఖాసస్తూ చేసుకోవడానికి "జూన్ – 28" వరకు కొత్త పట్టాదారు పుస్తకం వచ్చిన వారందరూ మరియు పట్టా పాస్ బుక్ ఉన్న కూడా బీమా చేసుకొని రైతులు ఉంటే వారి యొక్క

1. రైతు బీమా ధరఖాస్తూ పత్రం.
2. పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్
3. పట్టాదారు ఆధార్ కార్డ్ జిరాక్స్
4. నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ లు

ఎ.ఈ.ఓ కి రైతు నేరుగా రైతు వేదిక, బీబీపేట వద్దకు వచ్చి సమర్పిస్తే 2024, ఆగస్టు నుండి వారు రైతు బీమాకి అర్హులు అవుతారని తెలియజేయడం జరుగుతుంది.కావున ఈ పథకాన్ని 18 నుండి 59 సంవత్సరాలు ఉన్న ప్రతి యొక్క రైతు రేపు అనగా " జులై 22," – సోమవారం నుండి ఆగస్టు 5వ తేదీ లోపల ధరకాస్తూ చేసుకొని వినియోగించుకోవాలని మనవి. ఇట్లు యం. రాఘవేంద్ర మీ వ్యవసాయ విస్తరణ అధికారి బీబీపేట...

# కామారెడ్డి పార్టి ప్రెసిడెంట్ పండ్ల రాజన్న పుట్టినరోజు వేడుకల.



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 21: కామారెడ్డి లో ఆటో యూనియన్ తరుపున కాంగ్రెస్ కామారెడ్డి ప్రెసిడెంట్ పండ్ల రాజన్న కి హృదయపూర్వక పుట్టినరోజు శ్శుభకాంక్షలు తెలిపిన ఆటో యూనియన్ ప్రెసిడెంట్ లడ్డు, రవి, శ్రీనివాస,నర్సింలు, నరసింహులు, నరేష్, రాము, రాజేందర్, నయీమ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మున్సిపాలిటీలో ఘనంగా ఆషాడ మాస బోనాల పండుగ

- ఫలహార బండి ఊరేగింపు..
- ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ మల్కాజిగిరి, జూలై 21 (తెలంగాణ కెరటం): మేడ్చల్ మున్సిపాలిటీ లో నిర్వహించిన బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేష్ యాదవ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే వేడుకల్లో బోనాల పండుగ ఒకటని బోనాల పండుగ ఒక ఇంటికో ఒక గల్లీకి మాత్రమే పరిమితం కాదని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సమాజం మొత్తం ఒక్కదాటిపై ఉండి జరుపుకునే పండుగ బోనాలు అని తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.

# వర్ష వాస పూర్ణిమ పురస్కరించుకొని భిక్షువులకు అన్నదానం






తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 : ర్ష వాస పూర్ణిమ పురస్కరించుకొని, ఆదివారం 100 మంది బౌద్ధ భిక్షువులకు బుద్ధ భగవాన్ సంపూర్ణజ్ఞానోదయం పొందిన బీహార్ లోని ఊరువేల (బుద్ధ గయా )లో మహా వీర మహా బోధి విహార లో 100మంది బౌద్ధ భిక్షువులకు ఉపసకులైన మురళి రెడ్డి , బౌద్ధ దమ్మ అల్ ఇండియా బుద్ధ సొసైటీ ఉపాధ్యక్షులైన నిజామాబాద్ జిల్లా పాలెం గ్రామ వాసి( బంతే సత్య బోధి) చే అన్న దానము నిర్వహించడం జరిగింది, ఈ వర్ష వాస పూర్ణిమ అన్నదాన కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా మహా బోధి మహా వీర విహార ప్రధాన అర్చకులు, బంతే సత్య నంద వచ్చి. అన్న దానం చేసిన మురళి రెడ్డి కి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు, అలాగే సకల కాలంలో వర్షలు కురువాలని దేశంలోనీ రైతులకు ఆహార ఉత్పత్తులు పేరుగాలని దీవించారు, ఈ వర్షవాస కొరకై ఆసియా దేశంలో, చాల దేశాల బౌద్ధ బిక్షువులు బుద్ధ గయా చేరుకొన్న విదేశీ బౌద్ధ భిక్షువులకు స్వాగతం పలుకుతూ, దేశంలోనీ పలు రాష్ట్రల భిక్షువులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు , ఈ కార్యక్రమనికి అల్ ఇండియా బుద్ధ సొసైటీ ఉపాధ్యక్షులు బంతే సత్య బోధి,అధ్యక్షతన నిర్వహించడం జరిగిందన్నారు.

# ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో గుడిసె వాసులకు తాటి పత్రాల పంపిణీ



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 21 : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం దేవనపల్లి (తాళ్లకుంట)లో గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గుడిసెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు సరిఅయిన వసతులు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేదలను గుర్తించిన ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్, ఎన్ ఎస్ యు ఐ బాల్కొండ నియోజకవర్గ జనరల్ సెక్రెటరీ మొండి దినేష్ ఆధ్వర్యంలో వారి సొంత డబ్బులతో పేద కుటుంబాలకు తాటి వత్రలు సహాయం చేయుటం జరిగిందన్నారు .మా పేదలను గుర్తించి ఇలాంటి సహాయం చేసిన యువకులకు గ్రామస్తులు పేదలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ యువకులు కార్తీక్, రేశ్వంత్, రిషి, రహీల్, అరవింద్, హర్షిత్ యువకులు పాల్గొన్నారు.

# మూడు కార్లు ఢీ హైవే 765 డి

- మెదక్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే చీ (765.) జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు



తెలంగాణ కెరటం కౌడిపల్లి ప్రతినిధి జులై 21 మెదక్ జిల్లా కౌడిపల్లి మెదక్ టు హైదరాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి, మొన్న శనివారం రోజున ధర్మసాగర్కు చెందిన రెడ్డి సుభాష్, అనే వ్యక్తి పని నిమిత్తం కౌడిపల్లికి వచ్చి తిరిగి వెళ్లే క్రమంలో కౌడిపల్లి మినీ ట్యాంక్ బండ్ సమీపంలో కారు నడుపుతున్న వ్యక్తి ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న బైకును ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న సుభాష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన మరువక ముందే మరసటి రోజు ఆదివారం సెలవు దినం, కావడంతో మరింత రద్దీగా ఉండే జాతీయ రహదారిపై ఆదివారం మరో సంఘటన చోటుచేసుకుంది,కార్ నడుపుతున్న వ్యక్తి రాంగ్రోట్లో వస్తున్న గుర్రాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న ఆల్టో కార్ని ఢీకొట్టడంతో, ఆల్టో కార్ వెనకాల ఉన్న, మరో స్విఫ్ట్ కార్, వెనక నుండి ఆల్టో కారుని ఢీకొట్టడం జరిగింది. మూడు కార్ల లో ప్రయాణిస్తున్న క్షతగాత్రులను వెంటనే 108 అంబులెన్స్ లో హాస్పిటల్కి తరలించారు, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పిట్లం మాజీ వైస్ ఎంపీపీ కూతురు అనారోగ్యంతో మృతి



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూలై 21: కామారెడ్డి జిల్లా పిట్లం మండల మాజీ వైస్ ఎంపీపీ నరస గౌడ్ కూతురు హన్సికప్రియా (15) అనారోగ్యంతో ఆదివారం నాడు హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. హన్సిక చిన్న వయస్సు లో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సోమవారం నాడు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అప్పుడే.. బిగ్ అప్డేట్ ఇచ్చిన మంత్రి పొంగులేటి..!



అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి సర్కారు ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతోంది. రైతులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన రుణమాఫీని అమలు చేసి.. వారి కళ్లల్లో సంతోషం నింపింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కాగా.. ఇప్పుడు ఇండ్లులేని నిరుపేదల కలను నిజం చేసే దిశగా సర్కారు అడుగులు వేస్తోంది. అయితే.. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చే ప్రక్రియపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్డేట్ ఇచ్చారు. ఆగస్టులో ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే.. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతోందని.. ఆగస్టులో తప్పనిసరిగా అందజేస్తామని పేర్కొన్నారు. ఆదివారం రోజున హైదరాబాద్లో రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్గా మువ్వా విజయబాబు బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. విజయబాబు రైతు నుంచి వచ్చిన నాయకుడని.. ఆయన తన పదవికి న్యాయం చేస్తాడనే నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలోని రైతులకు నీరందించడంలో.. నీటి పారుదల అభివృద్ధి సంస్థకు సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. ఖమ్మం జిల్లా మంత్రులం కూడా అండగా ఉంటామని తెలిపారు. రైతులకు సంబంధించిన టీజీఐడీసీ సంస్థను గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయటమే కాకుండా.. అభివృద్ధిని కూడా అందజేస్తున్నామని తెలిపారు మంత్రి పొంగులేటి. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. రైతులకు రూ. 31వేల కోట్ల రుణ మాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు కాగితాలకే అంకితం చేశారన్నారు. గత ప్రభుత్వం నీటి పారుదల, ధరణి ద్వారా రైతుల పట్ల తప్పుడు నిర్ణయాలను తీసుకోగా తాము సరి చేస్తూ చట్ట సవరణలు తెస్తున్నామన్నారు. మరోవైపు.. రాష్ట్రంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో.. అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం సాయంత్రం అన్ని జిల్లాల్లో వరద పరిస్థితిని మంత్రి సమీక్షించారు. జిల్లా యంత్రాంగం సహాయ పునరావాస చర్యల్లో నిమగ్నమై.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలతో పాటు గోదావరి ఉగ్రరూపం దాల్చింది. ఇప్పటికే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయటంతో.. అక్కడి పరివాహక ప్రాంతాల ప్రజలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా రెస్క్యూ టీంలు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని.. పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.



# ఆరోగ్యం

## చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మీ చర్మంపై దట్టమైన బ్రౌన్ స్పాట్స్ ఉన్నాయా? ఈ బ్రౌన్ స్పాట్స్ మీ చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తున్నాయా? వీటిని తొలగించుకునేందుకు మీరు రకరకాల క్రీములతో పాటు ప్యాచెస్ ని ప్రయత్నించి విఫలమయ్యారా? ఈ బ్రౌన్ స్పాట్స్ నుంచి ఉపశమనం కోసం ఇంకా ప్రయత్నాలు సాగిస్తున్నారా?వీటన్నిటికీ మీరు అవునని సమాధానం చెబితే ఈ ఆర్టికల్ ప్రత్యేకించి మీ కోసమే? ఈ రోజు బోల్డ్ స్కై లో మొండి బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకై సులభమైన చిట్కాలను పొందుబరచాము.చర్మంపైనుండే బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకై చిట్కాలుఈ రెమెడీస్ గురించి మీకు వివరించే ముందు ఏయే కారకాల వలన చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ఏర్పడతాయో తెలుసుకుందాం. కొన్ని అంతర్గత కారకాలు కాగా మరికొన్ని బాహ్య కారకాలు. విపరీతమైన ఎండలో బయటికి వెళ్లడం, విటమిన్ లోపాలు, ఒత్తిడి వంటివి కొన్ని సాధారణ కారణాలు.ఈ బ్రౌన్ స్పాట్స్ అనేవి హానీకరమైనవి కాకపోయినా ఇవి చర్మ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. అందుకే, బ్రౌన్ స్పాట్స్ కలిగి ఉండటం వలన అమ్మాయిలు కాస్త ఇబ్బందికి గురవుతారు.ఈ బ్రౌన్ స్పాట్స్ ని తొలగించాలని అనుకుంటే మీరు ఖచ్చితంగా సాంప్రదాయ సౌందర్య చిట్కాలపై ఆధారపడవలసిందే. ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాలు నేటి కెమికల్ బ్యూటీ ప్రోడక్ట్స్ కన్నా అద్భుతమైన ఫలితాలను అందిస్తాయని మీరు గుర్తించాలి.ఇక్కడ, బ్రౌన్ స్పాట్స్ నుంచి మీకు ఉపశమనం కలిగించే అద్భుతమైన చిట్కాలను పొందుబరిచాము.చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్ 1. ఆపిల్ సిడర్ వినేగార్కాస్తంత ఆపిల్ సిడర్ వినేగార్ ని డిస్టిల్డ్ వాటర్ తో కలపండి.ఈ మిశ్రమంలో కాటన్ బాల్ ని ముంచి దాంతో చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంపై కనీసం పది నుంచి పదిహేను నిమిషాల వరకు ఉండనిచ్చి ఆ తరువాత చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి.ఈ హోమ్ ట్రీట్మెంట్ ను కనీసం వారానికి మూడు నుంచి నాలుగు సార్లు పాటిస్తే చర్మంపైనున్న మొండి మచ్చల నుంచి విముక్తి లభిస్తుంది. . మజ్జిగతాజాగా తయారుచేసిన మజ్జిగలో కాటన్ ప్యాడ్ ని ముంచండి.ఆ తరువాత, మీ చర్మాన్ని గోరువెచ్చటి నీటితో శుభ్రపరచండి.ఈ రెమెడీని వారానికి రెండు మూడు సార్లు పాటించినట్లయితే ఆశించిన ఫలితం మీ సొంతమవుతుంది. 3. క్యాస్టర్ ఆయిల్కాస్తంత క్యాస్టర్ ఆయిల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి.ఈ ఆయిల్ ని పదిహేను నిమిషాల రకు మీ చర్మముపై ఉండనివ్వండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.వారానికి మూడు సార్లు ఈ రెమెడీని పాటించినట్లయితే చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ మటుమాయం అవుతాయి. 4. టమాటోతాజా టమాటో గుజ్జుని తీసుకుని ప్రభావిత ప్రదేశంపై సున్నితంగా రుద్దండి.ఈ టమాటో గుజ్జుని మీ చర్మంపై కనీసం 20 నుంచి 25 నిమిషాల వరకు ఉండనివ్వండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో చర్మాన్ని శుభ్రపరచండి.ఈ ప్రాసెస్ ని రోజూ పాటించడం వలన చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ తొలగిపోతాయి. 5. నిమ్మరసంరెండు టీస్పూన్ల తాజా



నిమ్మరసాన్ని తీసుకుని చర్మంపైనున్న బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.పది నుంచి పదిహేను నిమిషాల తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరుచుకోండి.వారంలో నాలుగైదు సార్లు ఇలా చేస్తే అద్భుతమైన ఫలితాలను పొందవచ్చు.6. శాండల్ వుడ్ పౌడర్ఒక టీస్పూన్ శాండల్ వుడ్ పౌడర్ ని ఒక టేబుల్ స్పూన్ రోజ్ వాటర్ తో కలిపండి.ఈ మిశ్రమాన్ని బ్రౌన్ స్పాట్స్ పై రుద్దండి.పదిహేను నిమిషాల వరకు మీ చర్మంపై నున్న ఈ మిశ్రమాన్ని కదపవద్దు. ఆ తరువాత గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి.ఈ సాంప్రదాయ సౌందర్య చిట్కాని వారానికి రెండు మూడుసార్లు పాటిస్తే మెరుగైన ఫలితాలను గమనించవచ్చు. చర్మంపై బ్రౌన్ స్పాట్స్ ని తొలగించేందుకు అద్భుతమైన రెమెడీస్ 7. పెరుగుతాజా పెరుగుని చర్మంపైన సమస్యాత్మక ప్రదేశంపై రుద్దండి.పది నుంచి పదిహేను నిమిషాలవరకు అలాగే ఉంచండి.ఆ తరువాత, చల్లటి నీటితో చర్మాన్ని శుభ్రం చేసి తేలికపాటి మాయిశ్చరైజర్ ను అప్లై చేయండి. 8. అలో వెరాతాజా అలో వెరా జెల్ ను తీసుకుని చర్మంపైన ప్రభావిత ప్రదేశంపై రుద్దండి.ఈ సహజ సిద్ధమైన పదార్థాన్ని ప్రభావిత ప్రదేశంపై పదిహేను నిమిషాల పాటు ఉండనివ్వండి.ఆ తరువాత, గోరువెచ్చటి నీటితో మీ చర్మాన్ని శుభ్రపరచండి.ఈ రెమెడీని రోజులో అనేకసార్లు పాటిస్తే వేగవంతంగా ఆశించిన ఫలితాలను గమనించవచ్చు.

## కడుపులో పురుగులు ; లక్షణాలు మరియు పసిపిల్లలకి దీని చికిత్స

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): పిల్లలు తల్లిదండ్రులకు వరాల వంటివారు. పిల్లలు ఆనందంగా ఉన్నప్పుడు, తల్లిదండ్రులు చాలా సంతోషపడిపోయి, వారి పిల్లలను సహజంగానే నవ్వే పాపలుగా వర్ణిస్తూ పోతారు. కానీ, పిల్లలు చిరాకుగా లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు తల్లిదండ్రులు 'ఏం జరిగిందో' అని తల్లడిల్లుతారు.చిన్నపిల్లలకు నొప్పి లేదా అసౌకర్యంగా ఉన్నప్పుడు వెంటనే ఏడుస్తూ నవ్వటమే మానేస్తారు. నొప్పి, అసౌకర్యం రెండూ పెద్ద సమస్యలే తెస్తాయి. కొన్ని కేసుల్లో, ప్రేగుల్లో



పురుగులు కూడా పసిపిల్లల్లో అసౌకర్యానికి కారణమవుతాయి.కడుపులో పురుగులు పసిపిల్లల్లో ఉండటానికి అనేక కారణాలు ఉండవచ్చు. మట్టిలో ఆడుకునే పిల్లలు నులిపురుగులు, కొంకిపురుగులు,ఎలికపాములు,టేప్ వార్మ్ మరియు కొరడాపురుగుల బారిన తరచుగా పడి ఇన్ఫెక్షన్ కి గురవుతారు.ఇసుకలో చెప్పులు లేకుండా నడవడం, ఇన్ఫెక్షన్ ఉన్న నీరుకి దగ్గర్లో ఉండటం, ఇన్ఫెక్షన్ ఉన్న ఆహారం తినడం, పానీయాలు తాగడం వంటి వాటి వలన కూడా ఇవి సోకుతాయి.సరిగ్గా ఉడకని ఆహారం లేదా శుభ్రంగా వండని ఆహారం తినటం వలన కూడా ఇన్ఫెక్షన్ రావచ్చు. పిల్లల చుట్టూ పరిశుభ్ర వాతావరణం ఉంచకపోతే ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాపిస్తాయి.ఈ కింద మీకు కడుపులో పురుగులు ఉండటం వల్ల మీ బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం ఎలా పడుతుందో వివరించాం. పూర్తిగా చదవండి, దీనికి చికిత్స కూడా వివరించబడింది.పొట్ట నొప్పికొంచెం బరువు తగ్గటంచిరాకుఆకలి లేకపోవటంపిల్లల్లో నులిపురుగుల తీవ్ర లక్షణాలుకొంకిపురుగుల వలన రక్తహీనతమలద్వారం చుట్టూ దురదదురద వలన నిద్రలేమిరక్తహీనతదద్దుర్ల వలన ర్యాషెస్ఆగని దగ్గువాంతులు మరియు విరేచనాలు (వెంటనే వైద్య సాయం తప్పనిసరి)పసిపిల్లల కడుపులో పురుగుల ప్రభావంకడుపులో పురుగులు పరాన్నజీవులు. ఈ పరాన్నజీవులు విటమిన్లు మరియు ఇతర పోషకాలను మీ బిడ్డ శరీరంలోంచి లాగేస్తాయి. ఇది పోషకలోపాన్ని కలిగిస్తుంది.పోషకలోపం ఉన్న పిల్లలు మామూలు పిల్లలకన్నా తక్కువ ఆరోగ్యంగా ఉంటారు. కడుపులో పురుగులు ఉన్న పిల్లలకి రోగనిరోధక శక్తి కూడా తగ్గిపోతుంది.రోగనిరోధక శక్తి తగ్గటం,పోషకలోపం, రక్తహీనత అన్నీ కలిపి మీ బిడ్డ ఆరోగ్యంపై దీర్ఘకాల ప్రభావం చూపిస్తాయి.పిల్లల్లో కడుపులోని పురుగులకి చికిత్సకొన్ని పరీక్షలు చేసిన తర్వాతే చికిత్స మొదలుపెట్టవచ్చు. ఈ సాధారణ పరీక్షలు గోళ్ల కింద పురుగులు లేదా మురికి కోసం పరీక్ష, అతుక్కునే టేపు పరీక్ష వంటివి చేస్తారు. కొన్ని కేసులలో కాటన్ దూదితో లేదా అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా చేస్తారు.1 నుంచి 3 ఏళ్ళ వయస్సు మధ్య పిల్లల్లో కడుపులో పురుగులకి సులభంగా చికిత్స చేయవచ్చు. పిల్లల వైద్యుడు ఏ రకపు పురుగులున్నాయో కనుగొనగానే దానికి సంబంధించిన మందులను, చికిత్సను సూచిస్తారు. ఈ చికిత్స సాధారణంగా మందులు లేదా ద్రావణాలు తీసుకోవటం వంటివే అయివుంటాయి. వైద్యుడు చికిత్స సూచించే వరకూ ఆగటం మంచిది ఎందుకంటే పురుగు రకాన్ని బట్టి మందు మారుతూ వుంటుంది.చికిత్స జరుగుతున్నప్పుడు, తర్వాత కూడా కొన్ని సంరక్షణ చర్యలు తీసుకోవటం మంచిది. మీ బిడ్డ డైపర్ ను రోజుకు రెండు మూడు సార్లు మార్చడం ముఖ్యం. టాయిలెట్ సీటు శుభ్రంగా ఉంచడం, మీ బిడ్డ గోళ్ళు కత్తిరించడం, వారిని శుభ్రంగా ఉంచడం కూడా ముఖ్యమైన పనులలో కొన్ని.

## బ్రెస్ట్ ఫీడింగ్ కి గుడ్ బై చెప్పగానే తల్లుల్లో కలిగే మార్పులు



పిల్లలకు పాలివ్వటమనేది సృష్టిలోనే తల్లిని పరవశింపచేసే అత్యుత్తమ దశ. ఎంతో మంది తల్లులు ఈ విషయంలో తమ ఆనందాన్ని చాటుకుంటూ ఉంటారు. పిల్లలకు పాలివ్వటంలో తాము పొందే ఆనందం అనిర్వచనీయమని చెబుతూ ఉంటారు.తల్లి గర్భంలోనే శిశువు ఊపిరి పోసుకున్నా శిశువుకి పాలివ్వటం చేతనే మాతృత్వపు ఆనందాన్ని రుచి చూశామని చాలా మంది తల్లులు అభిప్రాయపడుతున్నారు.అయితే, పిల్లలకు పాలివ్వటమనే ప్రక్రియకు అలవాటు పడటానికి తల్లి ఎన్నో విధాలా ప్రయత్నిస్తుంది. పళ్ళు అప్పుడప్పుడే రావటం మొదలైన శిశువులు తల్లిపాలను త్రాగే క్రమంలో తల్లిని కొరికేస్తూ ఉన్నా ఆ నొప్పిని తట్టుకుంటూ శిశువుకి పాలివ్వటంలో ఆనందాన్ని వెతుక్కుంటుంది మహిళ. ఈ విధంగా, తల్లుల్లో పిల్లలకు పాలిచ్చే దశలో శారీరక అలాగే మానసిక అంశాలు చోటుచేసుకుంటాయి.అలాగే, ఒక దశ రాగానే, పిల్లలకు తల్లిపాలను త్రాగే అలవాటును మాన్పించాలి.

ఈ దశలో తల్లి మరిన్ని ఇబ్బందులకు గురవుతుంది. ఈ దశలో ఎన్నో రకాల భావోద్వేగాలకు లోనవుతుంది.ఈ రోజు, అటువంటి దశలో పాలిచ్చే తల్లి ఎటువంటి శారీరక అలాగే మానసిక మార్పులకు గురవుతుందో తెలుసుకుందాం.బ్రెస్ట్స్ సెన్సిటివ్ గా మారతాయిబ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే తల్లుల బ్రెస్ట్స్ అనేవి అత్యంత సున్నితంగా మారతాయి. పాలు త్రాగుతూ పిల్లలు బ్రెస్ట్స్ ని కొరుకుతూ ఉంటారు. ఆ నొప్పిని అధిగమిస్తూనే పాలను అందించాలనే తాపత్రయంతో తల్లి ఇవన్నీ తట్టుకుంటుంది. దాంతో, రానురానూ బ్రెస్ట్ ఫీడింగ్ తల్లుల బ్రెస్ట్స్ అనేవి సున్నితంగా మారతాయి.

సున్నితం అనే మాట కూడా ఇక్కడ తక్కువే.బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపగానే ఈ ఇబ్బందులన్నీ తొలగిపోతాయని మీరు భావించవచ్చు. అయితే, అది మీ అపోహ మాత్రమే. బ్రెస్ట్ లోని సెన్సిటివ్ నెస్ తగ్గడానికి మరికొంత సమయం అదనంగా పడుతుంది.మాస్టిటిస్ పై పోరాటంఎంతో మంది బ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే తల్లులు బ్రెస్ట్ ఫీడింగ్ ని ప్రారంభించిన దశలో మాస్టిటిస్ తో పోరాడాల్సి వస్తుంది. బ్రెస్ట్ లో రక్తముతో కిక్కిరిసిన కణజాలములు అలాగే పాలు నిల్వఉండటం వలన మాస్టిటిస్ సంభవిస్తుందని అంటారు. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేసిన తరువాత కూడా ఈ లక్షణాలు కనిపిస్తాయి.

దాంతో, బ్రెస్ట్స్ అనేవి నొప్పిగా ఉంటాయి. అప్పుడప్పుడూ, వణుకుతో కూడిన జ్వరాన్ని కూడా మీరు గమనించవచ్చు.ఆకస్మిక హార్మోన్ల మార్పులుశిశువుకి బ్రెస్ట్ ఫీడింగ్ ని అందిస్తున్న సమయంలో చాలా మంది తల్లుల్లో ఓవులేషన్ ప్రక్రియ జరగదు. బ్రెస్ట్ ఫీడింగ్ ఆపేయగానే, శరీరం తిరిగి ఓవులేషన్ కి సిద్ధం అవుతుంది. అందుచేత, శరీరంలో ఆకస్మిక హార్మోనల్ మార్పులు సంభవిస్తాయి. అందువలన, బ్రెస్ట్స్ అనేవి నొప్పిగా అలాగే సున్నితంగా ఉంటాయి. అలాగే, భావోద్వేగ మార్పులు కూడా శరీరంలో కలిగే హార్మోనల్ మార్పుల వలన సంభవించినవే. బ్రెస్ట్ ఫీడింగ్ కి గుడ్ బై చెప్పగానే తల్లుల్లో కలిగే మార్పులు బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేసినా శిశువు సాంత్వన కోసం మీ వద్దకు రావచ్చుబ్రెస్ట్ ఫీడింగ్ స్టేజ్ ని పూర్తి చేసినప్పటికీ శిశువు మీ వద్దకు సౌకర్యం కోసం వస్తూ ఉంటుంది. పుట్టినప్పటి నుంచి వారి మొదటి ఆహారం మీ నుంచే లభించింది కాబట్టి శిశువు తరచూ మీ బ్రెస్ట్స్ వద్దకు వచ్చి సాంత్వన చెందటానికి ప్రయత్నిస్తుంది. కొన్నిసార్లు మీకిది ఇబ్బందిగా ఉండవచ్చు. అప్పుడు వారి దృష్టిని సున్నితంగా మరల్చాలి. అలా, వారి దృష్టిని పూర్తిగా మరల్చవచ్చు.బ్రెస్ట్స్ సాగిపోతాయిగర్భం దాల్చినదగ్గర నుంచి బ్రెస్ట్ ఫీడింగ్ దశ వరకూ జరిగే మార్పుల వలన మీ బ్రెస్ట్స్ అనేవి సాగిపోతాయి. బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నప్పుడు బ్రెస్ట్ కి చెందిన లిగమెంట్లతో పాటు కనెక్టింగ్ టిష్యూలు సాగిపోతాయి.

ఇవి, తిరిగి ఇదివరకటి సాధారణ స్థితికి చేరుకోవడం జరగదు. బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నప్పుడు పాలతో మీ బ్రెస్ట్స్ నిండి ఉండడం వలన ఈ మార్పులు మీకు కనపడవు. బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేయగానే, ఈ మార్పులు మీకు కనిపిస్తాయి. మీ బ్రెస్ట్స్ సాగిపోయాయన్న విషయం మీకర్థం అవుతుంది.పాలు ఇంకడానికి సమయం పడుతుందిబ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపగానే పాలు తయారవడం ఆగిపోతుందని మీరనుకోవచ్చు. అయితే, ఈ ప్రక్రియ కాస్త సమయం తీసుకుంటుంది. బ్రెస్ట్ లోని పాలు ఎండిపోవడానికి కొన్ని వారాలు లేదా కొన్ని నెలలు పట్టవచ్చు.

బ్రెస్ట్స్ లీక్ అవుతాయిపాలివ్వడం ఆపేయగానే కొంతకాలం వరకు మీ బ్రెస్ట్స్ నుంచి పాలు ఆకస్మాత్తుగా లీక్ అవుతూ ఉంటాయి. ఇందువలన, మీరు కొంచెం అసౌకర్యానికి గురికావచ్చు. దీని దృష్టిలో పెట్టుకుని మీరు జాగ్రత్తగా ఉండవచ్చు.బ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నంత కాలం తల్లులు బ్రెస్ట్ ఫీడింగ్ తో కలిగిన సమస్యల నుంచి విముక్తి కోసం ఎప్పుడెప్పుడు బ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపాలా అనే ఆలోచనతో ఉంటారు. ఐతే, ఒక్కసారి బ్రెస్ట్ ఫీడింగ్ ను ఆపేసిన తరువాత బ్రెస్ట్ ఫీడింగ్ లోని అసలు ఆనందం అర్థమవుతుంది. తమ శిశువుతో తమకున్న ప్రత్యేకమైన బాండ్ గుర్తొచ్చి బ్రెస్ట్ ఫీడింగ్ ని మిస్ అవుతారు.విశ్రాంతి లభిస్తుందిబ్రెస్ట్ ఫీడింగ్ ని ఆపేశారంటే మీరు తెల్లార్లూ ఎప్పుడుపడితే అప్పుడు శిశువుకి బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వడానికి నిద్రలేచే అవసరం ఉండదు. అందువలన, మీకు కావలసినంత విశ్రాంతి లభిస్తుంది. ఇదివరకటి కంటే ఎంతో ఉత్సాహంగా శక్తివంతంగా ఉంటారు. సరైన నిద్ర లభించడం చేత ఉదయాన్నే త్వరగా మేల్కొంటారు.బరువులో మార్పులుబ్రెస్ట్ ఫీడింగ్ ఇస్తున్నంత కాలం ఆకలి ఎక్కువగా వేస్తుంది. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ కు ధన్యవాదాలు తెలుపుకోవాలి. బ్రెస్ట్ ఫీడింగ్ ఇచ్చే సమయంలో అధిక కేలరీలు తీసుకున్నా కూడా మీరు అధిక బరువు పెరగరు. కొంత మంది మహిళలైతే బ్రెస్ట్ ఫీడింగ్ సమయంలో బరువు తగ్గామని కూడా చెప్తూ ఉంటారు. అయితే, బ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తవగానే మీ బరువులో మార్పు మొదలవుతుంది.

బ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తయిన తరువాత కూడా అదే విధమైన ఆహారపుటలవాట్లు కొనసాగితే అధిక బరువు సమస్యకు గురయ్యే ప్రమాదం ఎక్కువ.భావోద్వేగాల సమ్మేళనంబ్రెస్ట్ ఫీడింగ్ దశ పూర్తవగానే, మీరు భావోద్వేగాల సమ్మేళనంగా మారతారు. తరచూ, ఒకదానితో ఒకదానికి సంబంధంలేని భావోద్వేగాలకు గురవుతారు. హార్మోన్ల పెరుగుదల వలన ఈ మార్పు సంభవిస్తుంది. కొత్తగా లభించిన స్వతంత్రం వలన మీరు అధిక ఉత్సాహానికి గురికావచ్చు. అయితే, కొందరిలో డిప్రెషన్ కూడా కనిపించవచ్చు. వీటిని దృష్టిలో పెట్టుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

## మోకాలి నొప్పులనుండి తక్షణ ఉపశమనం కోసం ఈ హోంరెమెడీస్ ను ప్రయత్నించండి

హైదరాబాద్ ,(ఎ.ఎం.ఎస్): మోకాలి నొప్పి అనేది సాధారణ సమస్యగా మారిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ జీవితంలోని శారీరక ఒత్తిడి వలన లేదా స్పోర్ట్స్ఆడటం ద్వారా మోకాలి నొప్పి ఏర్పడవచ్చు.ఇంతకు ముందు, ఆర్థ్రైటిస్ వలన మోకాలి నొప్పి అనేది కేవలం వృద్ధులలో మాత్రవే కనిపించేది. ఈ సమస్య కీళ్ళ ద్రవాలు ఎండిపోవటంచేత తలెత్తుతుంది.కానీ, ఈ రోజుల్లోని వృత్తి రీత్యా ఎక్కువసేపు కూర్చుని పనిచేయటం అలాగే కొన్ని అనారోగ్యకరమైన లైఫ్ స్టైల్ హేబిట్స్ వలన వయసుతో సంబంధం లేకుండా చాలా మంది మోకాలి నొప్పి సమస్యతో



ఇబ్బందులు పడుతున్నారు. యువతలో కూడా ఈ సమస్య సర్వసాధారణమైపోయింది.మోకాలి కీళ్లు అనేవి మొత్తం శరీర బరువును బాలన్స్ చేయడానికి సహాయపడతాయి. శరీరంలో వీటిపాత్ర కీలకమైనది.మోకాలి నొప్పి వలన సాధారణ రోజువారి పనులను నిర్వహించడం కూడా ఎంతో కష్టతరంగా మారుతుంది. సరైన సమయంలో ఈ సమస్యను నిర్మూలించకపోతే ఈ సమస్య దీర్ఘకాల ఇబ్బందిగా మారుతుంది.చైనీయుల సాంప్రదాయ వైద్య పద్ధతిలో మోకాలి వద్ద కీళ్ల నొప్పులను నయం చేయడానికి కేరట్స్ ని విరివిగా ఉపయోగిస్తారు. పోషకాలతో పాటు శరీరానికి అవసరమైన ఫైబర్ కేరట్ లో పుష్కలంగా లభిస్తుంది. తద్వారా, మోకాలి కీళ్ల నొప్పులు పూర్తిగా నయం అవుతాయి. రెండు కేరట్స్ ని తురుముకుని అందులో కొంత నిమ్మరసాన్ని కలిపి తీసుకుంటే మోకాలి నొప్పుల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కేరట్ జ్యూస్ ని తాగినా చక్కటి ఫలితం లభిస్తుంది. లిగ్మెంట్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కేరట్ చక్కటి ఔషధంగా పనిచేస్తోంది.శరీరం పనితీరు సవ్యంగా ఉండేందుకు నీళ్లను సమృద్ధిగా తీసుకోవాలి. గాలి పీల్చుకోవడం ఎంత ముఖ్యమైనదో నీరు కూడా శరీరానికి అంత అవసరం. గ్లాసుడు నీళ్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అద్భుతంగా పనిచేస్తాయి. మోకాలి చుట్టూ ఉన్న కార్టిలేజ్ ను లూబ్రికేట్ చేసి మృదువుగా చేయడానికి సరైన మోతాదులో నీళ్లను తీసుకోవాలి. రక్తప్రసరణ సజావుగా సాగేందుకు అలాగే మోకాలి వరకు పోషకాలు అందేందుకు నీరు ఉపయోగపడుతుంది.యాంటీ ఇంఫ్లేమేటరీ పదార్థాలు ఉల్లిపాయలతో సమృద్ధిగా కలవు. ఇవి మోకాలి నొప్పులను తగ్గించేందుకు తోడ్పడతాయి. అలాగే, శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పనితీరుని మెరుగుపరచడానికి దోహదపడతాయి. ఉల్లిపాయలలోనున్న సల్ఫర్ కంటెంట్ అనేది మోకాలి కీళ్ల వద్ద నున్న నొప్పులను తగ్గించేందుకు సహకరిస్తాయి.శరీరంలోని ఒత్తిడిని తగ్గించి ఏ భాగంలోనైనా నొప్పులను తగ్గించేందుకు మసాజ్ ఉపయోగపడుతుంది. వివిధ రకాల ఔషధ నూనెలతో బామ్మా, అమ్మమ్మలు మోకాలికి మసాజ్ చేసుకోవడం మనం గమనించిన విషయమే. మసాజ్ చేయడం ద్వారా రక్తప్రసరణ సజావుగా సాగుతుంది. అలాగే, కీళ్ల వద్ద లూబ్రికేషన్ తగిన మోతాదులో ఉంటుంది. వీటివల్ల మోకాలి నొప్పి తగ్గుముఖం పడుతుంది.ప్రపంచవ్యాప్తంగా లక్షలాది ప్రజలు యోగా ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందుతున్నారు. శరీరానికి అలాగే మనసుకు ఆరోగ్యాన్ని ప్రసాదించేది యోగా. మోకాలికి అనువుగా ఉండే ఆసనాల ద్వారా మోకాలి నొప్పుల సమస్యను నివారించుకోవచ్చు. అయితే, మోకాలిపై అధిక ఒత్తిడిని కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోండి. తద్వారా, మోకాలి నొప్పి నుంచి ఉపశమనం పొందండి.కొబ్బరి నూనెలో లభించే ఔషధ గుణాలు వివిధరకాల ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు తోడ్పడతాయి. ఒక కప్పుడు కొబ్బరినూనెను తీసుకుని కాస్త వెచ్చగా చేసి ఈ వెచ్చటి నూనెతో మోకాలిపై మసాజ్ చేయండి. ఇలా చేస్తే, కీళ్ల వద్దకు రక్తప్రసరణ సజావుగా సాగుతుంది. ఈ ప్రక్రియ ద్వారా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.మోకాలి నొప్పుల నుంచి ఉపశమనం కోసం ఈ రెమెడీని ప్రయత్నించండి. గుప్పెడు బతువా ఆకులను తీసుకుని వాటిని నూరి వాటినుంచి కాస్తంత రసాన్ని తీసుకోండి. ఈ రసాన్ని రోజూ పరగడుపునే తీసుకోవడం వలన మోకాలి నొప్పుల బాధ తగ్గుతుంది.భారతీయ మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన పదార్థం పసుపు. ఇందులో అనేక క్రిమిసంహారక లక్షణాలు కలవు. వివిధ రకాల ఆరోగ్యసమస్యలను నివారించడానికి పసుపు అమితంగా ఉపయోగపడుతుంది. పసుపుని ప్రభావిత ప్రదేశంపై అప్లై చేయడం ద్వారా లేదా పసుపుని ఆహారంలో తీసుకోవడం ద్వారా అద్భుత ఫలితాలు పొందవచ్చు. కొన్ని టేబుల్ స్పూన్ల పసుపును ఒక గ్లాసుడు పాలలో కలిపి ప్రతి రోజూ తీసుకుంటే ఆశించిన ఫలితాలను పొందవచ్చు.పసుపులో నున్నటువంటి అద్భుతమైన ఔషధ గుణాలు మెంతులలో కూడా కలవు. కొన్ని టేబుల్ స్పూన్ల మెంతిగింజలను వేచుకుని వాటిని పొడిగా చేసుకోవాలి. ఆ తరువాత కొన్ని నీళ్లను వేయించిన మెంతిగింజల పొడితో కలిపి పేస్ట్ లా తయారుచేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ప్రభావిత ప్రదేశంపై అప్లై చేస్తే తక్షణ ఉపశమనం లభిస్తుంది.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net